వాయిస్ టుడే
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 8
సోమవారం, జూలై 10, 2023
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ శామ్ కోషీ!

### కేంద్రానికి సుప్రీం కొలీజియం సిఫార్సు



**న్యూఢిల్లీ:** ఛత్తీస్‌గఢ్ హైకోర్టు న్యాయ మూర్తి జస్టిస్ పి.శామ్ కోషీని తెలంగాణ హైకోర్టుకు బదిలీ చేయాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్ర చూడ్ నేతృత్వంలోని - మిగతా 2వ పేజీలో

## బీజేపీ, బీఆర్ఎస్ ఎప్పుడూ ఒకటి కాబోవని చెప్పండి

- దుష్ప్రచారం దీటుగా తిప్పికొట్టండి
- పార్టీ లైన్ దాటితే కఠినచర్యలుంటాయి
- బీజేపీ నేతలకు నడ్డా సీరియస్ క్లాస్

## దక్షిణాదిపై ప్రత్యేక ఫోకస్..

# ప్రత్యేక ఎజెండా



### బీఆర్ఎస్‌కు బీజేపీ 'బీ టీమ్' అంటూ కాంగ్రెస్ చేస్తున్న ప్రచారం ఇబ్బందిగా మారింది

- బీఆర్ఎస్ పట్ల మెతక వైఖరి ప్రచారంతో ఇబ్బందులు
- బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో రాష్ట్ర నేతల మొర
- రాష్ట్ర ప్రభుత్వ అవినీతిపై ఘాటుగా ఆరోపణలు
- చర్యల్లేకపోవడంపై సందేహాలు
- తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి..
- ఆందోళన చెందవద్దని రాష్ట్ర నేతలకు సూచించిన జేపీ నడ్డా
- అవినీతికి పాల్పడినవారిని వదిలే ప్రసక్తే లేదని, చర్యలుంటాయని వెల్లడి
- గెలుపే లక్ష్యంగా సమన్వయంతో పని చేసుకుంటూ వెళ్లాలని సూచన
- ఎన్నికలయ్యే దాకా వెంటే ఉండి పూర్తి సహకారం అందిస్తామని భరోసా
- 11 రాష్ట్రాల బీజేపీ అధ్యక్షులు, నేతలతో జరిగిన భేటీలో దిశానిర్దేశం
- త్వరలో జరగబోయే అన్ని అసెంబ్లీ ఎన్నికల్లో గెలవాల్సిందేనని వ్యాఖ్య



*బీఆర్ఎస్ పట్ల బీజేపీ మెతక వైఖరి అవలంబిస్తోందన్న ప్రచారంతో పార్టీలో గందరగోళం నెలకొందని.. రెండింటి మధ్య అవగాహన కుదిరిందన్న ప్రచారం ఇబ్బందికరంగా మారిందని బీజేపీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డాకు రాష్ట్ర నేతలు ఫిర్యాదు చేశారు. కేంద్ర ప్రభుత్వ పెద్దలు తరచూ బీఆర్ఎస్ సర్కారు అవినీతి, అక్రమాలపై ఘాటుగా ఆరోపణలు చేయడానికే పరిమితమవుతూ.. ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై సందేహాలు ముసురుకుంటున్నాయని వివరించినట్లు సమాచారం. దీనిపై స్పందించిన నడ్డా..*

2లో

*అన్ని అంశాలూ తమ దృష్టిలో ఉన్నాయని, ఆందోళన చెందవద్దని సూచించినట్టు తెలిసింది. అవినీతికి పాల్పడే వారెవరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని.. తగిన సమయంలో కచ్చితంగా చర్యలు ఉంటాయని పేర్కొన్నట్టు సమాచారం. నాయకులంతా సమన్వయంతో ముందుకు వెళ్లి, ప్రజల మద్దతు కూడగట్టాలని.. తాము వెంటే ఉండి పూర్తి సహకారం అందిస్తామని స్పష్టం చేసినట్టు తెలిసింది.*



# వైభవంగా ఉజ్జయినీ మహంకాళి బోనాలు

- అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన సీఎం కేసీఆర్
- పలువురు మంత్రులు, ప్రజా ప్రతినిధులు, ప్రముఖుల ప్రత్యేక పూజలు
- మహాకాళి అమ్మవారిని దర్శించుకున్న దత్తాత్రేయ, మల్లారెడ్డి, భట్టి, కిషన్‌రెడ్డి
- బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్న భక్తులు


**రాంగోపాల్‌పేట్, జులై 9 (వాయిస్ టుడే):** చారిత్రక సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి బోనాల జాతర ఆదివారం వైభవంగా జరిగింది. సీఎం కేసీఆర్ దంపతులతో పాటు వేలాది మంది భక్తులు అమ్మవారికి బోనాలు, సాక, తొట్టెలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఆదివారం ఉదయం 3.30 గంటలకు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కుటుంబసభ్యులతో కలిసి దేవాలయా నికి వచ్చారు. ఆయన సతీమణి స్వర్ణ అమ్మవారికి బోనం సమర్పించారు. మంత్రి మొదటి పూజ చేసిన అనంతరం 4.15 గంటలకు సాధారణ భక్తులను అనుమతించారు. పలువురు ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

#### ముఖ్యమంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం

ముఖ్యమంత్రి కేసీఆర్ తన సతీమణితో కలిసి అమ్మవారిని దర్శించుకుని పట్టువస్త్రాలు సమర్పించి పూజలు చేశారు. దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్‌కుమార్, - మిగతా 2వ పేజీలో

## కేసీఆర్.. మోదీ మధ్య రహస్య ఒప్పందం

### ట్విట్టర్‌లో వైఎస్ షర్మిల



**హైదరాబాద్, జులై 9 (వాయిస్ టుడే):** కేసీఆర్‌ను ప్రధాని నరేంద్ర మోదీ కేడీ అంటే.. మోదీని బోడీ అని కేసీ అర్ అంటున్నారని.. 'నువ్వు కొట్టినట్లు చెయ్యి, నేను పడ్డట్లు ఏడుస్త'చందంగా ఇద్దరి మధ్య రహస్య ఒప్పందం కుదిరిందని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిల రెడ్డి విమర్శించారు. ఢిల్లీ దాకా కేసీఆర్ అవినీతి పాకిందని చెబుతున్న బీజేపీ ఇన్నాళ్లు ఎందుకు విచారణ జరిపించలేదని ఆమె 2లో

## త్వరలో నానమ్మ ఊరికి మంత్రి కేటీఆర్..


### కోనాపూర్‌కు వస్తానంటూ ట్వీట్



**కామారెడ్డి, జులై 9 (వాయిస్ టుడే):** 'ఇచ్చిన మాట ప్రకారం కోనాపూర్‌లో ప్రభుత్వ పాఠశాల భవన నిర్మాణం పూర్తి చేశాం. త్వరలోనే దానిని ప్రారం భిస్తాం. మా నానమ్మ వెం కటమ్మ సంతోషిస్తుంది'.. అని మున్సిపల్, ఐటీ శాఖల మంత్రి కేటీఆర్ ఆదివారం ట్విట్టర్‌లో పోస్టు చేశారు. నానమ్మ వెంకటమ్మ స్మారకార్థం ఆమె పుట్టిన ఊరైన కామారెడ్డి జిల్లా బీబీపేట మండలం కోనాపూర్‌లో ఆధునిక హంగులతో బడి 2లో

## బీఆర్ఎస్‌తో బ్రేకప్ కాలేదు

### సీపీఐ రాష్ట్ర కార్యదర్శి సాంబశివరావు



**కరీంనగర్, జులై 9 (వాయిస్ టుడే):** బీఆర్ ఎస్ పార్టీతో బ్రేకప్ కాలేదని, రానున్న ఎన్నికల్లో బీజేపీని నిలువరించేందుకు అన్నీ కుదిరితే బీఆర్ఎస్ తో పొత్తు ఉంటుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబ శివరావు స్పష్టం చేశారు. పరస్పర ఓటు బదిలీ, సీట్లు ఇచ్చిపుచ్చుకునే ధోరణి బాగుంటేనే పొత్తు అని, లేకుంటే సింగిల్‌గానే పోటీ చేస్తామని వెల్లడించారు. కమ్యూనిస్టులకు ఓట్లు, సీట్లు 2లో

# అవసరమైతే గాండీవం ఎత్తాలి

### బ్రాహ్మణులను హేళన చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదు

### బ్రాహ్మణులు రాజకీయంగా రాణించాలి.. 'బ్రహ్మగర్జన'సభలో ఎమ్మెల్సీ కవిత



**హుడా కాంప్లెక్స్, జులై 9 (వాయిస్ టుడే):** 'అవసరమైనప్పుడు వేదం చదవాలి. గాండీవం కూడా ఎత్తాలి.. సమయం, సందర్భాన్ని బట్టి స్ఫూర్తిని అలవర్చుకోవాలి.. విజ్ఞతను ప్రదర్శించాలి' అని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బ్రాహ్మణులకు పిలుపునిచ్చారు. సరూర్‌నగర్ స్టేడియంలో ఆదివారం బ్రాహ్మణ రాష్ట్ర సంఘం ఆధ్వ ర్యంలో నిర్వహించిన బ్రహ్మగర్జన సభలో ఆమె ముఖ్య అతిథిగా ప్రసంగించారు. సింహాలు గర్జించాలని.. అప్పుడే అడవి ఆర్డర్‌లో ఉంటుందని, మేఘాలు గర్జించా లని.. అప్పుడే సమాజం చల్లగా ఉంటుందని వ్యాఖ్యానించారు. 75 ఏళ్ల స్వాతంత్ర భారతంలో ఏ ఒక్క ప్రభుత్వం కూడా బ్రాహ్మణులకు ఒక్క రూపాయి ఇవ్వలేదనీ కానీ బీఎస్ఎస్ ప్రభుత్వం అర్చక స్వాములకుజీతాలు ఇస్తోందని, ఉద్యోగ భద్రత కల్పిస్తోందని, దూపదీప నైవేద్యాల సొమ్మును రూ.2,500 నుంచి రూ.10 వేలకు పెంచిందని ఆమె గుర్తు చేశారు. బోనాల పండుగ సందర్భంగా హైదరాబాద్‌లోని 1,600 పైగా ఆలయాలకు రూ.16,000 నుంచి రూ. ఐదు లక్షల వరకు ఇచ్చిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఐఏఎస్, ఐపీఎస్ చదువుకోవాలనే వారికి స్టడీ సర్కిళ్లలో అవకాశం కల్పిస్తున్నట్టు తెలిపారు.

#### హేళన చేస్తే క్షమించం

బ్రాహ్మణులను చూసి హేళన చేసే వారిని బీఆర్ఎస్ ప్రభుత్వం క్షమిం చదని కవిత స్పష్టం చేశా రు. బ్రాహ్మణులు సైతం రాజకీయంగా రాణించాలని ఆకాంక్షిం చారు. బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జగన్మోహన్ శర్మ అధ్యక్షతన జరిగిన సభలో సత్యానంద భారతీస్వామి, ప్రభుత్వ సలహాదారు కేవీ రమణాచారి, టీఎస్ఐడీసీ చైర్మన్ వేణుగోపాలచారి, ఎమ్మెల్సీ వాణిదేవి, ఎమ్మెల్యేలు సుధీర్ రెడ్డి, శ్రీధర్‌బాబు, మాజీ ఎంపీ లక్ష్మీకాంతరావు, మాజీ ఎమ్మెల్సీలు రాంచందర్‌రావు, పురాణం సతీష్, దేవిప్రసాద్, ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు, మాజీ ఎమ్మెల్యే ఎంవీఎస్ఎస్ ప్రభాకర్, బ్రాహ్మణ సంఘం కార్యదర్శి తులసి శ్రీనివాస్, కోశాధికారి మునిపెల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

**మాజీ మంత్రి చంద్రశేఖర్‌తో ఈటల భేటీ** 2లో

**తెలుగులో తీర్పునివ్వడం అభినందనీయం** 2లో

**కడియం కుబేరుడు అవినీతి తిమింగలం** 2లో
ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ధ్వజం



## ఉత్తరాదిన భారీ వర్షాలు

- ఢిల్లీలో 40 ఏళ్ల రికార్డు బద్దలు
- వివిధ ఘటనల్లో 19 మంది మృతి..
- యమున సహా పొంగిపొర్లుతున్న పలు నదులు

ఉత్తరభారతాన్ని భారీ వర్షాలు వణికిస్తున్నాయి. కొండచరియలు విరిగి పడిన ఘటనల్లో 19 మంది చనిపోయారు. ఢిల్లీలోని యమున సహా పలు నదులు పొంగిపొర్లుతున్నాయి. దేశ రాజధానిలో 24 గంటల వ్యవధిలో రికార్డు స్థాయిలో 153 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఢిల్లీతోపాటు జమ్మూకశ్మీర్, లద్దాఖ్, హిమాచల్ ప్రదేశ్‌ల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ విభాగం హెచ్చరించింది.

# ఇక గ్లోబల్ గండికోట

- విశాఖ, తిరుపతిలో కూడా ఒబెరాయ్ గ్రూప్ హోటల్స్‌కు వర్చువల్‌గా శంకుస్థాపన
- ఇలాంటి గ్రూపుల రాకతో ఈ ప్రాంతానికి అంతర్జాతీయంగా గుర్తింపు
- గ్రాండ్ కాన్యన్ ఆఫ్ ఇండియాగా పిల్చుకునే గండికోట ప్రపంచానికి పరిచయం

*ఇలాంటి కంపెనీలు మన గురించి బయట గొప్పగా చెప్పుకునే పరిస్థితి కల్పిద్దాం.. మరెన్నో ప్రాజెక్టులు ఈ ప్రాంతానికి వచ్చేందుకు ఈ గ్రూప్ దిక్సూచి ఈ నెలలో వైఎస్సార్ స్టీల్ కార్పొరేషన్‌కు ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్స్ ఆ తర్వాత రెట్టించిన వేగంతో స్టీల్ ప్లాంట్ నిర్మాణ పనులు ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు హబ్‌గా మారుతున్న కొప్పర్తి ప్రస్తుతం దేశంలో పర్యాటకం కీ రోల్ పోషిస్తోంది. దీనిని దృష్టిలో ఉంచుకొని ఒక దార్శనికతతో తన డైనమిక్ లీడర్షిప్‌తో సీఎం వైఎస్ జగన్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని పర్యాటక రంగం అభివృద్ధి చెందుతోంది. ఇందులో మమ్మల్ని భాగస్వాములను చేస్తున్నందుకు కృతజ్ఞతలు. ప్రపంచ స్థాయి సెవెన్ స్టార్ రిసార్ట్స్‌ను, మంచి రూమ్స్, ఆహ్లాదకరమైన వాతావరణంలో ఏర్పాటు చేస్తాం. ఏపీలో హోటల్స్ స్థాపించడం వల్ల ఇక్కడి వారికి ఉపాధి ఇవ్వగలుగుతాం. ప్రఖ్యాతిగాంచిన ఈ గండికోటలో మంచి సౌకర్యాలతో లగ్జరీ సెవెన్ స్టార్ రిసార్ట్‌ను ఏర్పాటు చేస్తున్నాం. తిరుపతి, వైజాగ్‌లో కూడా హోటల్స్‌ను ప్రారంభిస్తాం. 2025కు ఈ హోటల్స్ ప్రారంభమవుతాయి.*

*- విక్రమ్‌సింగ్ ఒబెరాయ్, ఒబెరాయ్ హోటల్స్ సీఈవో*

2లో



## అధిక పెన్షన్ దరఖాస్తులకు రేపే ఆఖరు

- గడువు పెంచే యోచన లేదంటున్న ఈపీఎఫ్ఓ వర్గాలు
- నిబంధనల సడలింపుతో భారీగా పెరిగిన దరఖాస్తులు
- ఇప్పటి వరకు ఆన్‌లైన్‌లో దాఖలైనవి 17.54 లక్షలపైనే

**హైదరాబాద్:** ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈపీఎ ఫ్‌వో) చందాదారులకు అధిక పెన్షన్ దరఖాస్తు గడువు ఈ నెల 11వ తేదీతో ముగుస్తోంది. క్షేత్రస్థాయి నుంచి వచ్చిన విజ్ఞ ప్తుల మేరకు ఇప్పటికే మూడుసార్లు దరఖా స్తుల గడువు పెంచిన నేపథ్యంలో.. ఇకపై పొడిగింపు ఉండదని ఈపీఎఫ్‌వో వర్గాలు చెప్తున్నాయి. నిబంధనల సడలింపుతో దర ఖాస్తులు బాగా పెరిగాయని.. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 17.54 లక్షల మంది అధిక పెన్షన్ కోసం ఆన్‌లైన్‌లో ఆప్షన్ ఇచ్చుకు న్నారని తెలిపాయి. 26(6) పత్రాన్ని సమర్పించే విషయంలో వెసులుబాటు ఉద్యోగులకు ఊరట ఇచ్చిందని వివరించాయి. సోమ, మంగళవారాలు కూడా ఆప్షన్ ఇచ్చుకునే అవకాశం ఉందని, దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించాయి.

వాయిస్ టుడే
జనగాత్రం - మనసేత్రం
హైదరాబాద్
సోమవారం 10 జూలై 2023

# సాయికి 'గళ' నివాళి

**హస్తినాపురంలో సంతాపసభ.. హాజరైన సీఎం కేసీఆర్, మంత్రులు, కళాకారులు**



**రంగారెడ్డి జిల్లా, జులై 9 (వాయిస్ టుడే):** తెలంగాణ ఉద్యమ గాయకుడు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ వేద సాయిచంద్‌కు సీఎం కేసీఆర్ సహా పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు, తోటి కళాకారులు, అభిమానులు ఘన నివాళు లర్పించారు. సాయిచంద్ దశదిన కర్మ సందర్భంగా ఆదివారం హస్తినాపురంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంతాప సభకు ముఖ్యమంత్రి హాజరయ్యారు. సాయిచంద్ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. అధైర్యపడొద్దు, అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆయన వెంట మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రులు మహమూద్ అలీ, చామకూర మల్లారెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, గంగుల కమలాకర్, శ్రీనివాస్‌గౌడ్, జగదీశ్‌రెడ్డి, నిరంజన్ రెడ్డి, వేముల ప్రశాంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ బాల్క సుమన్, ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, గోరటి వెంకన్న, ఎమ్మెల్యేలు సుధీర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, రసమయి బాలకిషన్ ఇతర ప్రజా ప్రతినిధులు ఉన్నారు. ఈ సందర్భంగా కళాకారులు తమ స్వరాలతో సాయిని స్మరించారు. 'పాలమూరు పిల్లగాడు బయలుదేరెనే..ప్రపంచ వేదిక మీద ప్రజలపాటై నిలిచెనే..అమరచింత చిన్నవాడు ఎల్లలు దాటేనే..స్వరాష్ట్ర సాధన ధ్యానం చేసి గానం చేసెనే..'అంటూ సురేందర్, మధుప్రియ, సందీప్, బిత్తిరి సత్తి, యశ్‌పాల్, సంతోష్ కుమార్, ప్రసాద్ తదితర కళాకారులంతా ఒకే గొంతుగా పాటను ఆలపించి సాయికి ని వాళులర్పించారు. ఈ పాటకు సీఎం కేసీఆర్ సైతం కంటతడి పెట్టడం గమనార్హం. గాయని మధు ప్రియ ఆలపించిన 'నాన్నా... నాన్నా..నీ మనసెంతో తీయన నాన్నా..'అంటూ ఆలపించిన గీతానికి సాయిచంద్ తండ్రి వెంకటరాములు కన్నీరు మున్నీరుగా విలపించారు. పలువురు కళాకారులు, బీఆర్ఎస్ పార్టీ నేతలు, అభిమానులు సాయిచంద్‌తో తమకు ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. సాయిచంద్ మరణం తెలంగాణకు తీరని లోటని వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. తమ జిల్లా (మహబూబ్‌నగర్)కు చెందిన సాయిచంద్ తన పాటతో ప్రజలందరి గుండెల్లో నిలిచిపోయారని పేర్కొన్నారు.

## కేసీఆర్.. మోదీ మధ్య రహస్య ఒప్పందం

(మొదటి పేజీ తరువాయి)

ఆదివారం ట్విట్టర్ వేదికగా ప్రశ్నించారు. కేసీఅర్‌ది అత్యంత అవినీతి ప్రభుత్వమైతే తక్షణ దర్యాప్తునకు ఎందుకు ఆదేశాలు ఇవ్వలేదని నిలదీశారు. మాయల ఫకీరు ప్రాణా లు చిలకలో ఉన్నట్లు.. కేసీఅర్ అవినీతి చిట్టా బీజేపీ దగ్గర ఉందంటూ ఆమె వ్యాఖ్యా నించారు. బీజేపీకి బీఆర్ఎస్ బీ టీం కాకపోతే కేసీఆర్‌ను ఎందు కు అరెస్ట్ చేయలేదని సూటిగా ప్రశ్నించారు. 'రాష్ట్రాన్ని దోచుకు తిన్న కల్వకుంట్ల కుటుంబానికి బీజేపీనే అండా దండ అని.. పైకి సిగపట్లు, లోపల చప్పట్లు.. ఇదే రెండు పార్టీల దొంగ రాజ కీయం'.. అని ఆమె ఎద్దేవా చేశా రు. బీజేపీ బీఆర్ఎస్ రెండూ వేర్వేరు పార్టీలు కావని స్పష్టం చేశారు. రెండు పార్టీలు కలిసి 'బీజేపీ రాష్ట్ర సమితి'రాజకీయాన్ని నడుపుతు న్నాయని దుయ్యబట్టారు. నిజంగా కేసీఆర్ తెలంగాణ బిడ్డే అయితే, బీజేపీతో వైరమే ఉంటే.. మోదీ రాష్ట్రానికి వస్తే ఎందుకు మొహం చాటేస్తున్నట్టని షర్మిల నిలదీశారు.

## త్వరలో నానమ్మ ఊరికి మంత్రి కేటీఆర్..

(మొదటి పేజీ తరువాయి)

నిర్మిస్తానని మంత్రి కేటీఆర్ గతంలో హామీ ఇచ్చారు. ఈ మేరకు గతేడాది మే 10న సొంత డబ్బులతో పాఠశాల భవన నిర్మాణానికి కేటీఆర్ శంకుస్థాపన చేశారు. రూ. 2.5 కోట్లతో ఆధునిక హంగులతో భవనం నిర్మించారు. పూర్తయిన పాఠశా ల భవనం ఫొటో, వీడియోను కేటీఆర్ ఆదివా రం ట్విట్టర్‌లో షేర్ చేసి త్వరలోనే ప్రారంభిస్తా మని పేర్కొన్నారు. మంత్రి ప్రకటనపై కోనాపూర్‌వాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## బీఆర్ఎస్‌తో బ్రేకప్ కాలేదు

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యం కాదని, ప్రజలపక్షం ఉంటూ పాలకవర్గాల విధానాలు ఎండగట్టడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. ఆదివారం ఆయ న కరీంనగర్‌లో విలేకరులతో మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీతో మునుగోడు ఉప ఎన్నిక నుంచి సంబంధాలు ఉన్నాయని, కమ్యూనిస్టుల మద్దతుతోనే మునుగోడులో బీజేపీని ఓడించగలిగామని చెప్పారు. కానీ పొత్తులపై తలవంచే ప్రసక్తి లేదని, గౌరవానికి భంగం కలిగితే ఊరుకోబోమని వ్యాఖ్యానించారు. బీజేపీకి తెలుగు రాష్ట్రాల్లో స్థానం లేదన్నారు.

## ఇక గ్లోబల్ గండికోట

**కడప, జులై 9 (వాయిస్ టుడే):** గ్రాండ్ కాన్యన్ ఆఫ్ ఇండియాగా పిల్చుకునే మన గండికోటను ప్రపంచానికి పరిచయం చేస్తున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. వైఎస్సార్ జిల్లా జమ్మలమడుగు నియోజకువర్గంలోని గండికోటలో ఆదివారం ఆయన ఒబెరాయ్ హెూటల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. తిరుపతి, విశాఖ పట్నం ఒబెరాయ్ హెూటల్స్‌కు కూడా వర్చువల్‌గా శంకుస్థాపన చేసిన అనంతరం మాట్లాడారు. దేవుడి దయ వల్ల ఈరోజు మరో మంచి కార్యక్రమం జరుగుతోం దన్నారు. ఒక్కరోజే గండుకోట, విశాఖుపట్నం, తిరుపతితో కలిపి మూడు చోట్ల ఒబెరాయ్ హెూటళ్ల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రుమాలు జరగడం సంతోషకరం అని చెప్పారు. ఒబెరాయ్ లాంటి గ్రూపు ఇక్కడకు వచ్చి.. సూపర్ లగ్జరీ సెవెన్ స్టార్ హెూటల్ నిర్మాణం చేపడుతోందన్నారు. ఇలాంటి పెద్ద పెద్ద గ్రూపులు వచ్చి ఇలాంటి హెూటల్స్ కడితే గండికోట గ్లోబల్ టూరిజం మ్యాప్‌లోకి చేరుతుందని తెలిపారు. ఈ ప్రాజెక్టుల వల్ల వైఎస్సార్ జిల్లా, గండికోట రెండూ అంతర్జాతీయంగా చోటు దక్కించు కుంటున్నాయని అన్నారు. ఈ సందర్భంగా సీఎం జగన్ ఇంకా ఏమన్నారంటే..

**ఉద్యోగావకాశాలు విస్తృతం:** ఇక్కడ ఒబెరాయ్ హెూటల్ రావడం వల్ల ఉద్యోగావ కాశాలు కూడా పెరుగుతాయి. ఈ హెూటల్ వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 500 నుంచి 800 మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయి. ఒబెరాయ్ ప్రాజెక్టు అనేది మిగిలిన ప్రాజెక్టులు రావడానికి ఒక దిక్సూచిగా ఉపయోగపడుతుంది. గండికోటలో ఇలాంటి గ్రూపు ప్రాజెక్టులు రావడానికి ఇంకా అవకాశం ఉంది. ఒబరాయ్ లాంటి ఇంకో గ్రూపుని తీసుకొచ్చే కార్యక్రమం ముమ్మరంగా చేస్తాం. ఇంతకుముందు విక్రమ్ ఒబెరా య్‌తో మాట్లాడుతూ ఇక్కడ గోల్ఫ్ కోర్ట్ పెట్టే ఆలోచన చేస్తే హెూటల్‌కు మంచిదని, ఈ ప్రాంతంలో ఉద్యోగ అవకాశాలు కూడా మెరుగవుతాయని.. ఈ హెూటల్‌ను ఒక గోల్ఫ్ రిసార్ట్‌గా దేశానికి, ప్రపంచానికి పరిచయం చేసే అవకాశాలు ఉంటాయని చెప్పాను. ఆ దిశగా అడుగులు వేసేలా ఆలోచన చేస్తామన్నారు. విక్రమ్ ఒబెరాయ్‌కి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుకుంటు న్నాను. ఇక్కడ ఈ ప్రాజెక్టు రావడానికి శాయశక్తులా కృషి చేసిన చీఫ్ సెక్రటరీ కెఎస్ జవహర్‌రెడ్డి నుంచి పర్యాటక శాఖ అధికారులు, జిల్లా కలెక్టర్ సహా ప్రతి ప్రభుత్వ అధికారికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు.

# దక్షిణాదిపై ప్రత్యేక ఫోకస్.. ప్రత్యేక ఎజెండా

**హైదరాబాద్, జులై 9 (వాయిస్ టుడే):** ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన 11 రాష్ట్రాల బీజేపీ అధ్యక్షులు, సంస్థాగత ప్రధాన కార్యదర్శులు, వివిధ రాష్ట్రాల ఇన్‌చార్జులతో జరిగిన సమావేశంలో వివిధ అంశాలపై జేపీ నడ్డా దిశానిర్దేశం చేశారు. ఇందులో తెలంగాణకు సంబంధించిన అంశాలపై చర్చ జరిగినప్పుడు రాష్ట్ర నేతలు పలు అంశాలను లేవనెత్తగా.. జాతీయ పార్టీ తరఫున నడ్డా స్పష్టత ఇచ్చారు.



**బీఆర్ఎస్ పట్ల మెతక వైఖరి ఉండదు!**

భేటీ సందర్భంగా బీఆర్ఎస్‌కు బీజేపీ బీ టీం అంటూ కాంగ్రెస్ చేస్తున్న ప్రచారం ఇబ్బందికరంగా మారిందని రాష్ట్ర ముఖ్యనేతలు కిషన్‌రెడ్డి, లక్ష్మణ్, డీకే అరుణ, పొంగులేటి సుధాకర్‌రెడ్డి తదితరులు నడ్డా దృష్టికి తీసుకొచ్చినట్టు తెలిసింది. ఈ ప్రచారాన్ని ప్రజలు నమ్మే పరిస్థితులు కనిపిస్తున్నందున తగిన చర్యలు తీసుకోవాలని కోరినట్టు సమాచారం. దీనిపై స్పందించిన నడ్డా.. "తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వచ్చేందుకు కచ్చితంగా అవకాశాలు ఉన్నాయి. అవినీతికి పాల్పడిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు. పార్టీ నాయకత్వం దృష్టిలో అన్ని అంశాలు ఉన్నాయి. తగిన సమయంలో కచ్చితంగా అవసరమైన చర్యలు ఉంటాయి. మీ పని మీరు చేసుకుంటూ వెళ్లండి. పార్టీ బలోపేతం, ప్రజల్లో మద్దతు కూడగట్టడంపై సమన్వయంతో ఐక్యంగా కృషి చేయండి" అని స్పష్టం చేసినట్టు తెలిసింది.

**ఏపీలో పార్టీ పరిస్థితిపైనా చర్చ**

భేటీ సందర్భంగా ఏపీలో పార్టీ ప్రస్తుత పరిస్థితిపై చర్చకు వచ్చినట్టు తెలిసింది. అక్కడ చేపడుతున్న కార్యక్రమాలు, వచ్చే ఎన్నికల్లో పార్టీ పరిస్థితి ఎలా ఉండబోతున్నదన్న అంశాలు, ఇతర సంస్థాగత పరిస్థితులను ఆ రాష్ట్ర నేతలు నడ్డాకు వివరించినట్టు సమాచారం. ప్రస్తుతం ఏపీలో పరిస్థితి రాజకీయంగా పెద్దగా ఆశాజనకంగా లేదని.. క్షేత్రస్థాయిలో అంతగా బలపడనందున వచ్చే ఎన్నికల్లో ప్రభావం చూపే అవకాశాలు తక్కువనే చర్చ జరిగినట్టు తెలిసింది.

# బీజేపీ, బీఆర్ఎస్ ఎప్పుడూ ఒకటి కాబోవని చెప్పండి

**హైదరాబాద్:** 'బీఆర్ఎస్, బీజేపీ ఒకటి కాదనే ప్రచారాన్ని సమర్థవంతంగా గట్టిగా తిప్పికొట్టండి.. ఈ రెండు పార్టీలు ఎప్పుడూ ఒకటి కావు..కాబోవు అనే విషయాన్ని విడమర్చి చెప్పండి. బీఆర్ఎస్‌తో బీజేపీకి గతంలోనూ ఎలాంటి ఒప్పందాలు లేని విషయాన్ని, బీఆర్ఎస్ మన ప్రధాన శత్రువు అని చాటండి. గతంలో చోటుచేసుకున్న పరిణామాలను, బీఆర్ఎస్, కాంగ్రెస్ కలిసి దాదాపు ఇరవై ఏళ్లుగా వివిధ సందర్భాల్లో కలిసి సాగుతున్న విషయాన్ని ఎండగట్టండి. ఎవరో ఏదో అంటున్నారని, బీజేపీపై దుష్ప్రచారం చేస్తున్నారని మా దృష్టికి తీసుకొచ్చే ముందు క్షేత్రస్థాయిలో ఆ ప్రచారాన్ని బలంగా తిప్పికొట్టండి. ప్రజలకు వాస్తవాలు వివరించి మద్దతు కూడగట్టండి. పార్టీ వ్యతిరేక ప్రచారాన్ని సమష్టిగా ఎదుర్కోండి..'అంటూ బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా రాష్ట్ర నేతలకు క్లాస్ తీసుకున్నారు. 'ఎన్నికల సమరంలోకి దిగి అన్ని సవాళ్లను ఎదుర్కోండి. అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందేందుకు ఉమ్మడిగా కృషి చేయండి. ఏ సమస్యలున్నా మీకు అండగా నిలుస్తాం. పూర్తి సహాయ సహకారాలు అందిస్తాం. మీరంతా సీనియర్ నేతలు. రాజకీయాల్లో ఎలా వ్యవహరించాలో మీకు మేము చెప్పాల్సిన అవసరం లేదు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా ఎదుర్కొనేలా కార్యాచరణను సిద్ధం చేసుకుని ముందుకు సాగండి..'అని చెప్పారు. నగరంలోని నోవాటెల్ హెూటల్లో ఆదివారం రాత్రి







పొద్దు పోయేదాకా రాష్ట్ర పార్టీ ముఖ్య నేతలతో నడ్డా ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ భేటీలో రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి, పార్లమెంటరీబోర్డు సభ్యుడు డా.కె.లక్ష్మణ్, జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, రాష్ట్ర పార్టీ ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్, తమిళనాడు సహ ఇన్‌చార్జి పొంగులేటి సుధాకరరెడ్డి, జాతీయ కార్యవర్గస భ్యులు విజయశాంతి, వివేక్ వెంకటస్వామి, గరికపాటి మోహన్‌రావు పాల్గొన్నారు.

**లీకులిస్తే ఉపేక్షించేది లేదు..:** వివిధ స్థాయిల్లోని నేతలు గత కొంతకాలంగా మీడియా చిట్‌చాట్‌ల పేరిట, లీకులతో జరిపిన వ్యవహారం పార్టీకి నష్టం చేసిందని, ఇకపై ఎవరూ ఇలాంటి కార్యకలాపాలకు పాల్పొడొద్దని నడ్డా హెచ్చరించినట్టు సమాచారం. 'పార్టీ క్రమశిక్షణను ఎవరూ ఉల్లంఘించకూడదు. ఇదే పద్ధతి కొనసాగిస్తే కఠిన చర్యలు ఉంటాయ్'అని అన్నట్టు తెలిసింది. కర్ణాటకలో పార్టీకి ప్రజల్లో మద్దతున్నా, పార్టీ నాయకులు, ముఖ్యనేతల మధ్య సమన్వ యం లేకపోవడం, విభేదాలు రోడ్డెక్కడంతో ప్రజల తిరస్కారా నికి గురికావాల్సి వచ్చిందని వివరించినట్టు తెలిసింది. తెలంగాణలో కర్ణాటక పరిస్థితి ఎదురుకాకుండా పార్టీ నేతలంతా సమన్వయంతో కలిసికట్టుగా ముందుకు సాగాలని దిశానిర్దేశం చేసినట్లు పార్టీవర్గాలు తెలిపాయి. 'పార్టీ లైన్ దాటొద్దు..నోరు జారొద్దు.. క్రమశిక్షణను ఉల్లంఘించొద్దు... పార్టీ కేడర్‌లో విశ్వాసం, నమ్మకం నింపండి. పూర్తి విశ్వాసంతో ముందుకు సాగండి..'అని సూచించినట్లు వెల్లడించాయి. రాత్రి నోవాటెల్‌లోనే బసచేసిన నడ్డా, సోమవారం ఉదయం ఢిల్లీకి తిరిగి వెళ్లనున్నారు. రాష్ట్ర శాసనసభ ఎన్నికలు సమీపి స్తున్న నేపథ్యంలో వంద రోజుల ప్రణాళికను సిద్ధం చేసుకో వాలని రాష్ట్ర నాయకత్వం నిర్ణయించినట్టు సమాచారం.

# తెలుగులో తీర్పునివ్వడం అభినందనీయం

**జస్టిస్ నవీన్‌రావు చొరవ ప్రశంసనీయం.. సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి**



**పంజగుట్ట (హైదరాబాద్), జులై 9 (వాయిస్ టుడే):** తెలుగు రాష్ట్రాల జిల్లా కోర్టుల్లో కూడా ఒకటి, రెండు మినహాయించి తెలుగులో తీర్పులివ్వడం లేదని అలాంటిది తెలంగాణ హైకోర్టులో తెలుగులోనే తీర్పు ఇచ్చేందుకు జస్టిస్ పి.నవీన్‌రావు చూపిన చొరవ అభినందనీయమని సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో విశ్వనాథ సాహిత్యపీఠం ఆధ్వర్యంలో ఆదివారం జస్టిస్ పి.నవీన్‌రావుకు అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జస్టిస్ సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ... తమిళనాడులో వాదనలు, తీర్పులన్నీ తమిళంలోనే ఉంటాయన్నారు. చాలా రాష్ట్రాల్లో 75% హైకోర్టు తీర్పులు కూడా వారి భాషల్లోనే ఇస్తున్నారని ఈ విషయంలో తెలుగురాష్ట్రాలు చాలా వెనుకబడి ఉన్నాయని చెప్పారు. జస్టిస్ నవీన్‌రావు న్యాయవాదవృత్తిలోకి ప్రవేశించినప్పటి నుంచి చూస్తున్నానని ఇలాంటి తీర్పులు ఇవ్వడం ఆయనకే సాధ్యమని కొనియాడారు. ప్రభుత్వ న్యాయవాదులు చేసే ఉత్తర ప్రత్యుత్తరాలు కూడా తెలుగులోనే ఉంటే కొంతమేర మార్పు తీసుకొచ్చే అవకాశముందన్నారు. జస్టిస్ నవీన్‌రావు మాట్లాడుతూ...తాను ఇంటర్‌వరకు తెలుగు మీడియంలోనే చదువుకున్నానని, ఇంటర్ తర్వాత ఆంగ్లమాధ్యమంలోకి వెళ్లి ప్రాక్టీస్ కూడా ఇంగ్లిష్‌లోనే చేశాన న్నారు. తెలుగులో తీర్పు ఇచ్చినప్పటికీ ఇంగ్లిష్ పదాలకు సమానమైన తెలుగు పదాలు వాడలేక పోయానన్నారు. రాబోయే రోజుల్లో వచ్చే న్యాయమూర్తులు పూర్తిస్థాయిలో తెలుగు తీర్పులిచ్చే ప్ర యత్నం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. పీఠం అధ్యక్షుడు, సాహితీవేత్త కొండల్‌రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి బుద్ధ ప్రసాద్, రామచంద్రమూర్తి, శ్రీనివాస్, హరగోపాల్ హాజరయ్యారు.

## తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ శామ్ కోషీ!

(మొదటి పేజీ తరువాయి)

కొలీజియం ఆదివారం కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. ఛత్తీస్‌గఢ్ హైకోర్టు నుంచి తనను బదిలీ చేయాలంటూ జస్టిస్ కోషీ చేసిన విజ్ఞప్తిని కొలీజియం పరిగణనలోకి తీసుకుంది. వాస్తవానికి మధ్యప్రదేశ్ హైకోర్టుకు పంపించాలని తొలుత భావించినప్పటికీ ఆయన అంగీకరించలేదు. మధ్యప్రదేశ్ మినహా మరో హైకోర్టుకు బదిలీ చేయాలని జస్టిస్ కోషీ విన్నవించడంతో తెలంగాణ హైకోర్టుకు బదిలీ చేస్తూ కొలీజియం సిఫార్సు చేసింది.

## వైభవంగా ఉజ్జయినీ మహంకాళి బోనాలు

(మొదటి పేజీ తరువాయి)

ఈవో గుత్తా మనోహర్‌రెడ్డి, వేద పండితులు, అర్చకులు పూర్ణ కుంభంతో ఆయనకు స్వాగతం పలికారు. మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఎంపీ కేకే తదితరులు కూడా సీఎంకు స్వాగతం పలికారు. సీఎం వెంట మంత్రులు ప్రశాంత్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, ఎంపీ జోగినిపల్లి సంతోష్ వచ్చారు. కాగా హరియాణ గవర్నర్ బండారు దత్తాత్రేయ, కేంద్రమంత్రి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు జి.కిషన రెడ్డి, ఎంపీ కె.కేశవరావు, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, ఎమ్మెల్యేలు ఈటల రాజేందర్, ముఠా గోపాల్, మాగంటి గోపీనాథ్, కాలేరు వెంకటేష్, దానం నాగేందర్, ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కె.కవిత, మాజీ మంత్రి మర్రి శశిధర్‌రెడ్డి, మాజీ ఎంపీలు వి.హన్మంతరావు, అంజన్‌కుమార్ యాదవ్, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, ఇతర ప్రజా ప్రతినిధులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఎమ్మెల్సీ కవిత బంగారు బోనంతో అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. ఆలయానికి వచ్చే సమయంలో విడిగా వచ్చిన కవిత, తిరిగి వెళ్లేటప్పుడు మాత్రం తల్లిదండ్రులతో కలిసి వెళ్లారు.

**పద్మారావు ఇంట్లో విందుకు సీఎం:** మహంకాళి అమ్మవారికి పూజలు చేసిన తర్వాత ముఖ్యమంత్రి నేరుగా టకారాబస్తీలోని డిప్యూటీ స్పీకర్ పద్మారావు నివాసానికి వెళ్లారు. ఆయన కుటుంబసభ్యులతో కలిసి బోనాల విందును ఆరగించారు. సీఎంతో పాటు ఆయన సతీమణి, మంత్రులు మల్లారెడ్డి, మహమూద్ అలీ, శ్రీనివాస్‌గౌడ్, ఎంపీ సంతోష్, ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కవిత తదితరులు ఉన్నారు.

# మాజీ మంత్రి చంద్రశేఖర్‌తో ఈటల భేటీ

**వికారాబాద్, జులై 9 (వాయిస్ టుడే):** బీజేపీ రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్, మాజీ మంత్రి చంద్రశేఖర్‌ను కలిశారు. ఆదివారం ఈటల హైదరాబాద్‌లోని చంద్రశేఖర్ నివాసానికి వెళ్లారు. చంద్రశేఖర్ బీజేపీని వీడనున్నారనే వదంతుల నేపథ్యంలో ఆయనను బుజ్జగించేందుకే ఈటల వచ్చారనే ప్రచారం జరుగుతోంది. భేటీ అనంతరం బయటకు వచ్చిన ఇద్దరు నేతలు మీడియాతో మాట్లాడారు. 'కర్ణాటకలోనూ ఎస్సీ వర్గీకరణకు బీజేపీ హామీ ఇచ్చింది. ఇక్కడ కూడా అందుకోసం కృషి చేస్తాం. పార్టీతో చర్చలు జరుపుతాం. మాకు కామన్ ఎజెండా ఉంది. కేసీఆర్ మా ఇద్దరినీ మోసం చేశారు. ఆయనను గద్దె దించేందుకు కలిసి పని చేస్తాం. చంద్రశేఖర్ పార్టీ మారతారనే వదంతుల్లో ఎలాంటి వాస్తవం లేదు'అని ఈటల వెల్లడించారు. అనంతరం చంద్రశేఖర్ మాట్లాడుతూ.. 'పార్టీ బాగుపడాలని చర్చించాం. ఉద్యమ సమయంలో పదవులను త్యజించి, కొట్లాడి తెలంగాణ తెచ్చుకున్నాం. రాష్ట్రం బాగుపడాలనే చర్చించాం' అని చెప్పారు. అయితే ఈటలకు ఇచ్చిన పదవి కూడా బీజేపీ కార్యవర్గంలో లేనిదేనని.. లేని పదవికి విలువ ఎక్కడ ఉంటుందని..? చంద్రశేఖర్ తన సన్నిహితుల వద్ద పేర్కొన్నట్లు సమాచారం.

# కడియం శ్రీహరి కుబేరుడు.. అవినీతి తిమింగలం

**ఆయన ఎస్సీ కాదు.. బీసీ**
**త్వరలో కడియం ఆస్తులన్నింటినీ బయటపెడతా**

**జఫర్‌గఢ్, జులై 9 (వాయిస్ టుడే):** 'ఎమ్మెల్సీ కడియం శ్రీహరి కుబేరుడు.. అవినీతి తిమింగలం, ఆయన ఎస్సీ కాదు, ఆయన తల్లి పద్మశాలి సామాజికవర్గానికి చెందిన వారు'అని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య మరోసారి సంచలన అరోపణలు చేశారు. జనగామ జిల్లా జఫర్‌గఢ్ మండలం హిమ్మత్‌నగర్, తిమ్మాపూర్ గ్రామాల్లో అసంపూర్తిగా ఉన్న నూతన గ్రామపంచాయతీ భవనాల పనులకు ఆదివారం ఎమ్మెల్యే రాజయ్య శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా హిమ్మత్‌నగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో కడియం శ్రీహరి పలు శాఖల మంత్రిగా పనిచేసిన సమయంలో ఘన్‌పూర్ నియోజకవర్గాన్ని కుదవపెట్టి భారీగా అస్తులు సంపాదించారన్నారు. మలేసియా, సింగపూర్, బెంగళూరు, హైదరాబాద్, ఏపీలోని గుంటూరులో కడియంకు ఉన్న ఆస్తుల న్నింటినీ త్వరలో బయటపెడతానన్నారు. కడియం అవినీతిపై అనాడే 'ఖల్‌నాయక్'అనే పుస్తకాన్ని ముద్రించినట్లు గుర్తు చేశారు. తాను ఎమ్మెల్యే కాక ముందే తన తండ్రి 3 గుంటల భూమి ఇస్తే తాను కష్టపడి 40 ఎకరాల భూమి, నాలుగు కార్లు సంపాదించానన్నారు. కానీ కడియం శ్రీహరి ఎమ్మెల్యే కాక ముందు ఆయన ఇంటికి గచ్చు లేదని, కిటికీలకు గోనె సంచులు కట్టుకొని ఉన్న వ్యక్తి ఈ రోజు రూ.కోట్లకు ఎలా పడగలెత్తారని ప్రశ్నించారు. కడియం శ్రీహరి నిజాయితీ పరుడైతే ఇన్ని అస్తులు ఎలా వచ్చాయో చెప్పాలని ప్రశ్నిం చారు. బీసీ అయి ఉండి.. కడియం శ్రీహరి ఎస్సీగా చెప్పు కుంటూ తిరుగుతున్నారన్నారు. దళితుడినని చెప్పుకునే వ్యక్తి నియోజకవర్గంలో ఏ ఒక్కచోట అంబేద్కర్, బాబూ జగ్జీవన రామ్ విగ్రహాల ఏర్పాటు కోసం కృషి చేయలేదని అన్నారు. ఆయనకు అప్పట్లో దళిత దొర అని పేరు ఉండేదన్నారు. బీఆర్ఎస్‌లో ఉండి ప్రభుత్వం చేపట్టే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్లో ఎక్కడా పాలుపంచుకోలేదన్నారు. ఇప్పుడు మాత్రం టికెట్ కావాలని చెప్పుకుంటూ తిరగడం సిగ్గుచేట న్నారు. 'నీకు చాలెంజ్ చేస్తున్నా.. నీవు కానీ, నీ అనుచం వర్గం కానీ ఎక్కడైనా బీఆర్ఎస్ అధికార కార్యక్రమాల్లో పాల్గొన్నట్లయితే నిరూపించుకోవాలి'అని అన్నారు. అప్పట్లోనే తాను వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశీస్సులతో నియోజకవర్గంలో 13 వేల ఇందిరమ్మ ఇళ్లు కట్టించినట్లు తెలిపారు.



# యువత స్వయం ఉపాధి అవకాశాలు కల్పించుకోవాలి



**స్వయం ఉపాధికి తెలంగాణ ప్రభుత్వం తోడ్పాటున అందిస్తుంది**

**పారిశ్రామిక అభివృద్ధితో ఉద్యోగ ఉపాధి అవకాశాలు: ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**

కోదాడ, జులై 9(వాయిస్ టుడే): యువత స్వయం ఉపాధి అవకాశాలను కల్పించుకొని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని కోదాడ అభివృద్ధి ప్రధాత, శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని గుడిబండ రోడ్లో నూతనంగా ఏర్పాటు చేసిన కార్ రిపేరింగ్ అండ్ సర్వీసింగ్ సెంటర్ను ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....... యువతకు స్వయం ఉపాధి రంగాల్లో తెలంగాణ ప్రభుత్వం అన్ని రకాలుగా తోడ్పాటున అందిస్తుంది అన్నారు. పారిశ్రామిక అభివృద్ధితో ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంపొందిస్తాయన్నారు. స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు ఇటువంటి సంస్థల ఏర్పాటుతో కోదాడ పట్టణం పారిశ్రామికంగా అభివృద్ధి సాధిస్తుందన్నారు ఒకప్పుడు నగరాలకే పరిమితమైన వాహనాల షో రూమ్ లో సర్వీసింగ్ సెంటర్లు నేడు కోదాడలో నగరాలకు దీటుగా ఏర్పాటు చేయడం అభినందనీయం. స్వయం ఉపాధి ఏర్పాటు చేసుకున్న యువతకు తన వంతు సహకారం అన్నివేళలా ఉంటుందన్నారు ఈ సందర్భంగా సర్వీసింగ్ సెంటర్ నిర్వాహకులు ఎమ్మెల్యేలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు చందు నాగేశ్వరరావు, వైస్ చైర్మన్ వెంపటి పద్మ మధుసూదన్,బిఆర్ఎస్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి, కార్మిక భాగం జిల్లా ప్రధాన కార్యదర్శి నయీమ్ , కౌన్సిలర్లు ఖాజా, ఒంటిపులి శ్రీనివాస్, నాయకులు నెమ్మది దేవమని, జొన్నలగడ్డ శ్రీనివాసరావు, గఫూర్ ఖాన్, సర్వీస్ సెంటర్ యాజమాన్యం, తదితరులు పాల్గొన్నారు.



## కార్మికుల శ్రమను దోపిడీకి గురి చేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం..!

**తెలుగుదేశం నల్గొండ పార్లమెంటు ప్రధాన కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు గౌడ్**

హుజూర్‌నగర్ జులై 9 (వాయిస్ టుడే): బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులను వెట్టిచాకిరి చేయిస్తూ వారిని శ్రమదోపిడికి గురిచేస్తుందని తెలుగుదేశం పార్టీ నల్గొండ పార్లమెంటు ప్రధాన కార్యదర్శి , హుజూర్‌నగర్ నియోజకవర్గ ఇన్చార్జి మండవ వెంకటేశ్వర్లు గౌడ్ విమర్శించారు. ఆదివారం గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో హుజూర్‌నగర్ లో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలకు తెలుగుదేశం పార్టీ అనుబంధ విభాగం టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి ఆధ్వర్యంలో సంఘీభావం తెలియజేసి మాట్లాడుతూ...కోడి కూయక ముందే లేసి గ్రామాలను శుభ్రం చేస్తూ స్వచ్ఛతకు మారుపేరుగా నిలుస్తున్న సిబ్బంది పట్ల ప్రభుత్వం ఉదాసీనతగా ఉండటం తగదన్నారు . గ్రామపంచాయతీ సిబ్బందిని వెంటనే పర్మినెంట్ చేయాలని , 11వ పిఆర్సి లో నిర్ణయించిన ప్రకారం 19 వేల రూపాయల వేతనాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు. పంపు ఆపరేటర్లు, ఎలక్ట్రిషన్స్, డ్రైవర్లు, కారోబార్లు, బిల్లు కలెక్టర్లకు 19500 వేతనం చెల్లించాలని , ప్రమాదంలో మరణించిన వారికి పది లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ పట్టణ పార్టీ కన్వీనర్ కొమ్మ గాని వెంకటేశ్వర్లు గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు కష్టాల కనకరత్నం, పెండెం అంజయ్య గౌడ్, వల్లపు దాసు కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి

**కాంగ్రెస్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు: ఎండి నిజాముద్దీన్**



హుజూర్‌నగర్ రూరల్, జూలై 9 (వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎండి నిజాముద్దీన్ కోరారు. ఆదివారం లింగగిరి గ్రామంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ముస్లిం మైనార్టీలు కాంగ్రెస్ పార్టీకి పూర్తిస్థాయిలో మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. కర్ణాటక తరహాలో కాంగ్రెస్ ను గెలిపించి రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో పార్టీని భారీ స్థాయిలో గెలిపించాలని పిలుపునిచ్చారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీకి అన్ని వర్గాల ప్రజలు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీర్చుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో పూర్తిస్థాయిలో ముస్లిం మైనార్టీ కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే మూడు నియోజకవర్గాల్లో కమిటీలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పిటిసి ఎండి హఫీజ , గ్రామ శాఖ అధ్యక్షులు చలమల రాఘవయ్య, ఎలక రాజుల సైదులు, యూత్ కాంగ్రెస్ నాయకులు కష్టాల నాగరాజు, మాజీ ఎంపిటిసి మర్రి లక్ష్మమ్మ నాగరాజు, మైనార్టీ సెల్ అధ్యక్షులు జానీ, శీలం చిరంజీవి పాల్గొన్నారు.

## దైవ చింతనతో మానసిక ప్రశాంతత

**గంగమ్మ తల్లి జాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**



కోదాడ ,జులై 9(వాయిస్ టుడే) : తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాల కు జాతర లు నిదర్శనం అని కోదాడ అభివృద్ధి ప్రధాత ప్రధాత, శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు అన్నారు.ఆదివారం అనంతగిరి మండల కేంద్రంలోని గంగమ్మ తల్లి జాతర కు ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గంగమ్మ తల్లి ఆశీస్సులతో పేదలందరూ సుభిక్షంగా ఉండాలని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే ప్రాంతాలు, వర్గాల వారీగా జరిగే జాతర లకు ప్రభుత్వ ప్రాధాన్యత లభించింది అన్నారు. మతాలకు అతీతంగా ప్రభుత్వమే కార్యక్రమాలు నిర్వహించడం అనేది తెలంగాణ లో మినహా మరెక్కడా లేదన్నారు.దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని ఆయన అన్నారు.ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని ఆయన అన్నారు.దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని ఆయన అన్నారు.ప్రజలు అందరు సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. ప్రజలు మంచి ఆరోగ్యంతో ఉండేలా చూడాలని గంగమ్మ తల్లిని వేడుకున్నారు.దేవాలయాల అభివృద్ధి ప్రభుత్వం కృషి చేస్తుంది అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గింజపల్లి రమేష్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు జొన్నలగడ్డ శ్రీనివాసరావు, స్థానిక సర్పంచ్ వెనపల్లి వెంకటయ్య, మాజీ సర్పంచ్ వీరయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు చార్లెస్, నాయకులు నాగేశ్వరరావు, ధన్వంత్ రెడ్డి, రాఘవరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## జీవో నెం 46 ను వెంటనే రద్దు చేయాలి

**పి డి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విప్లవరాజ్**



మునగాల 09 జులై(వాయిస్ టుడే) జీవో నెంబర్ 46 ను వెంటనే రద్దు చేయాలని PDSU రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విప్లవ రాజ్ ఓ ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా విప్లవరాజు మాట్లాడుతూ TSPLRB విడుదల చేసిన పోలీస్ రిక్రూట్మెంట్ మొదటి నుండి వివాదంగా కొనసాగుతూ వస్తుంది అందులో భాగంగానే కొత్తగా జీవో నెంబర్ 46 ను తీసుకువచ్చింది ఈ జీవో 46 వలన చాలా జిల్లాల అభ్యర్థులు నష్టపోవడం జరుగుతుంది ఒక హైదరాబాద్ సైబరాబాద్ రాచకొండ లలో 53% ఇవ్వడం తెలంగాణలోని ఇతర జిల్లాలకు మాత్రం 47% కేటాయించడం గ్రామీణ ప్రాంత అభ్యర్థులు తీవ్రంగా నష్టపోతారు ఇలా చేయడం అన్యాయం దుర్మార్గం చాలా బాధాకరం గతంలో 2018లో TSSP నీ రాష్ట్రవ్యాప్త పోస్టుగా ప్రకటించేవారు ఇప్పుడు ఈ జీవోతో జిల్లాల పరంగానే TSSP నీ భర్తీ చేయడం ద్వారా గ్రామీణ ప్రాంత అభ్యర్థులు తీవ్రంగా నష్టపోవడం జరుగుతుంది అదేవిధంగా ఈ జీవో నెంబర్ 46 పై తలెత్తిన గందరగోళంపై ప్రభుత్వం వెంటనే వివరణ ఇచ్చి ఈ జీవోను రద్దు చేసి ఈ నియామక ప్రక్రియను పాత పద్ధతిలోనే నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మునగాల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడుగా గోపాలరావు



మునగాల జులై 9(వాయిస్ టుడే): మునగాల మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించి మండల పార్టీ అధ్యక్షులు ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ ఓరుగంటి ప్రభాకర్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి భయ్యా నారాయణ పార్లమెంటరీ పార్టీ ఉపాధ్యక్షులు కొల్లు నరసయ్య పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి ఎర్రం కృష్ణారెడ్డి పార్టీ చిలుకూరు మండల కన్వీనర్ సాతులూరి గురవయ్య పార్టీ నడిగూడెం మండల కన్వీనర్ గుండు నాగేశ్వరావు మరియు మండల పార్టీ శ్రేయోభిలాషులు అభిమానులు కార్యకర్తల సమక్షంలో ఈ ఎన్నిక జరిగింది. తెలుగుదేశం మునగరం మండల పార్టీ అధ్యక్షుడుగలుగా నాదెళ్ల గోపాలరావు , మండల పార్టీ అధ్యక్షుడుగా గోలి పూర్ణ శంకర్ , ప్రధాన కార్యదర్శిగా శ్రీ అడిదల సుబ్బారెడ్డి , ఎర్రం రాజశేఖర్ రెడ్డి ఉపాధ్యక్షులుగా శ్రీ పత్తిపాక మల్లయ్య, చింతకుంట్ల వీరారెడ్డి సహాయ కార్యదర్శిగా సోమిరెడ్డి, వెంకటరెడ్డి , కోశాధికారిగా శ్రీ ఎస్ కే సైదా, ఎల్లావుల వీరబాబు, గాడిపర్తి మోహన్రావు ,గొల్లపూడి గురుస్వామి, ప్రచార కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా తెలుగు యువత మండల అధ్యక్షుడిగా బరాకతుగూడెం గ్రామానికి చెందిన ములుగురి ప్రదీప్ ని ఎన్నుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి వివిధ గ్రామాల నుంచి కార్యకర్తలు తరలివచ్చి తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు గోపాలరావు అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. తన శక్తి మేరకు పార్టీని పునర్ వైభవం దిశగా నడపడానికి ప్రయత్నిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన పెద్దలు పార్టీకి దిశా నిర్దేశం చేస్తూ తగిన సలహాలు ఇస్తూ కార్యక్రమాన్ని విజయవంతంగా చేసినందుకు అందరికీ కృతజ్ఞతలు చెప్పారు. నియోజకవర్గంలో పార్టీ పునర్ వైభవం కోసం అందరూ కలిసి రావాలని విభేదాలను వీడి పార్టీ కోసం శక్తి వంచన లేకుండా ప్రయత్నం చేసి పార్టీని బలోపేతం చేయాలని ఓరుగంటి ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.



## బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్న మున్నూరు కాపు సంఘ రాష్ట్ర కార్యదర్శి

వరంగల్ (వాయిస్ టుడే) వరంగల్ 32 డివిజన్‌కు చెందిన మున్నూరు కాపు సంఘ రాష్ట్ర కార్యదర్శి బండి కుమారస్వామి నేడు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎస్ఆర్ఆర్ తోటలో కుమారస్వామి నివాసంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ వారికి బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తాము చేస్తున్న అభివృద్ధిలో భాగస్వామ్యం అవ్వాలని నేడు బండి కుమారస్వామి బీఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగిందని నేడు పార్టీకి వారు సేవలు ఎంతో అవసరమని వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేతో పాటు మున్నూరు కాపు సంఘ రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య,కార్పొరేటర్లు పల్లం పద్మ రవి, మరుపళ్ళ రవి, ముష్కమళ్ళ అరుణ సుధాకర్, బిఆర్ఎస్ నాయకులు పోతు కుమారస్వామి,మండ వెంకన్న,33వ డివిజన్ అధ్యక్షులు మిరిపెల్లి వినయ్,వగిలిశెట్టి అనిల్,బొరిగం నాగరాజు,అడెపు భిక్షపతి, సంపత్ తదితరులు ఉన్నారు.



## జేపీ నడ్డాకి సోమారపు లావణ్య ఘన స్వాగతం

గోదావరిఖని, జూన్ 9 (వాయిస్ టుడే న్యూస్) భారతీయ జనతా పార్టీ దక్షిణాది రాష్ట్రాల అధ్యక్షుల మరియు ఇన్చార్జిల సమావేశం హైదరాబాదులోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా మరియు అఖిల భారతీయ ఆర్గనైజేషన్ సెక్రెటరీ బి ఎల్ సంతోష్ రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్ ,తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి , తమిళనాడు అధ్యక్షులు అన్నమలై , వివిధ రాష్ట్రాల అధ్యక్షులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులకు ఆహ్వానం పలకడానికి మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు లావణ్య ను నియమించడం జరిగింది, ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి కి రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు గీత మూర్తి కి ధన్యవాదాలు తెలియజేశారు.



## గ్రామ పంచాయితీ కార్మికుల న్యాయమైన డిమాండ్స్ వెంటనే పరిష్కారం చేయాలి

**సిపిఎం పార్టీ హుజూర్ నగర్ మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్**

హుజూర్‌నగర్ రూరల్, జులై 9 (వాయిస్ టుడే): గ్రామ పంచాయితీ కార్మికుల న్యాయమైన డిమాండ్స్ వెంటనే పరిష్కారం చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న సమ్మెలో భాగంగా ఈ రోజు హుజూర్‌నగర్ మండలంలో అమరవరం గ్రామంలో బిక్షాటన చేస్తున్న కార్మికులను ఉద్దేశించి సిపిఎం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల పరిశుభ్రత పాటించడం, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో గ్రామ పంచాయితీ కార్మికుల పాత్ర చాలా ముఖ్యమైన దని హుస్సేన్ అన్నారు... తెలంగాణ ప్రభుత్వం మల్టిపర్పస్ విధానం తెచ్చి కార్మికుల మెడపై కత్తి పెట్టారని, కార్మికుల ప్రాణాలు తీస్తున్న జీవో 51ని వెంటనే రద్దు చేయాలని హుస్సేన్ డిమాండ్ చేశారు. జీవో 60ప్రకారం జీతాలు పెంచాలని, కేటగిరీ వైజ్ గా వేతనాలు పెంచాలని, ప్రతి కార్మికునికి ప్రమాద బీమా, పర్మినెంట్ చేయాలని, కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు కొప్పుల ,వీరారెడ్డి గ్రామపంచాయతీ సిబ్బంది రెడ్డప్పంగు ,సైదులు నూకల, రామిరెడ్డి యాసారపు, పున్నయ్య, చలి కంటి, శ్రీను పొట్టే పొంగు ,సైదులు తదితులున్నారు.




## సమ్మెకు సంఘీభావం

కోదాడ /మోతే :జూలై 9(వాయిస్ టుడే): మోతె మండల కేంద్రంలో ఎంపిడివో కార్యాలయం ముందు జరుగుతున్న గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె 4వ రోజు సంఘీభావం ప్రకటించిన కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి పాల్గొన్న సిఐటియు మండల కన్వీనర్ కాంపాటి శ్రీను, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు అక్కులు,రవి,స్కైలాబ్,మంగయ్య తదితులున్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
సోమవారం 10 జూలై 2023

## వడ్డెర ఐక్యవేదిక ఆధ్వర్యంలో పదివేల రూపాయల సాయం



జూబ్లీహిల్స్ జూలై 9 (వాయిస్ టుడే): రహమత్ నగర్‌లోని వడ్డెర ఐక్య వేదిక తెలంగాణ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స కు డబ్బులు లేక ఇబ్బంది పడుతున్న ఓ కుటుంబానికి రాష్ట్ర వడ్డెర ఐక్యవేదిక ఆర్థిక సాయం అందించి మానవత్వాన్ని చాటుకుంది పటాన్ చెరువు కు చెందిన బాబయ్య ట్రాక్టర్ డ్రైవర్ గా జీవితం కొనసాగిస్తున్నారు ఈ సంఘటనలో బాబాయ్ కు కాలుకు తీవ్ర గాయాలు అయింది స్థానిక ఆసుపత్రిలో చికిత్స అందించగా ఆపరేషన్ నిర్వహించి కాలులో రాడ్ వేశారు ..ఆపరేషన్ వికరించడంతో మరోసారి రాడ్ వేసి ఘాటు వేశారు ఆరోగ్య పరిస్థితి మెరుగు పడకపోవడంతో ఆమె తమకు న్యాయం చేయాలని తమ నాదుకోవాలని పటాన్చెరు ఎమ్మెల్యే విన్నవించుకుంది దానికి ఆయన తానేమి చేయలేనని ప్రభుత్వం ద్వారా ఏదైనా ఎల్ఓసిపించేది ప్రయత్నిస్తామని చెప్పారు బాబయ్య భార్య నాయకుడు యాదయ్యకు తమ గోడును విన్నవించుకుంది స్పందించిన యాదయ్య తమ సంఘం తరపున పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని ఆదివారం ఎస్పీఆర్ లోని పిజిఆర్ ఆలయ ఆవరణలో అందించారు ఐక్యత కోసం తమ సంఘం ఎప్పుడు సహాయ సహకారాలు అందిస్తుందని గాయపడిన బాబాయి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు పటాన్చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి వెంకటేష్ స్పందించి బాబాయ్ కు ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు ముద్దాంగుల శేఖర్ మేఘన పద్మ నాగమణి మల్లయ్య వాసులు అమర్ నాయక్ చిన్నయ్య వెంకటేష్ పాల్గొన్నారు

## సీఎం సహాయ నిధి చెక్కులు అందించిన ఎమ్మెల్సీ మిర్జా రియాజుల్ హసేన్



జూబ్లీహిల్స్ జూలై 9 (వాయిస్ టుడే) : సోమాజిగూడ డివిజన్ ఎల్లారెడ్డి గూడ కు చెందిన ఎంఐఎం అధ్యక్షుడు షేక్ జాఫర్ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ ఇంచార్జ్ అన్వర్ సాదర్ ఆదేశాలతో దారుసలాం ఎంఐఎం పార్టీ కార్యాలయంలోని ఎమ్మెల్సీ ఎంఐ ఎం పార్టీ మిర్జా రియాజుల్ హసన్ అఫండి చేతుల మీదగా ఐదు మందికి సీఎం సహాయానిధి చెక్కులు అందించారు ఐదు మందికి నాలుగు లక్షల రూపాయల విలువ చెక్కులను అందించారు ఈ చెక్కులు లబ్ధిదారులు రబ్యా బేగం సోఫియా బేగం శ్రీనివాస్ తన్వీర్ ఫర్జానా బేగం సభ ఫాతిమా

## ఉప్పల్ ప్రజల కోసం ఉప్పల్ MLA బేతి సుభాష్ రెడ్డి పాదయాత్ర



చిలుకా నగర్ డివిజన్: (వాయిస్ టుడే న్యూస్) జూలై 9: ఉప్పల్ ప్రజల కోసం పాదయాత్ర కార్యక్రమంలో భాగంగా 5వ రోజు చిలుకా నగర్ డివిజన్ చిలుకానగర్ చౌరస్తా నుండి పెద్ద మసీదు లైన్, మార్కండేయ నగర్, చిల్కానగర్ గుట్ట, అభయాంజనేయ స్వామి దేవాలయం, మల్లికార్జున నగర్ శివాలయం, న్యూరామ్ నగర్, మర్రిచెట్టు, చిలక నగర్, బొడ్రాయి ప్రాంతంలో ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఉప్పల్ MLA శ్రీ బేతి సుభాష్ రెడ్డి స్థానిక కార్పొరేటర్ శ్రీమతి బన్నల గీతా ప్రవీణ్ ముదిరాజ్‌తో కలిసి పాదయాత్ర నిర్వహించడం జరుగింది. ప్రజల నుండి సమస్యలు తెలుసుకుంటూ ఇంటి ఇంటికి తిరుగుతూ సాగారు. ఈ పాదయాత్రలో కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్, స్థానిక కాలనీవాసులు, BRS పార్టీ నియోజకవర్గ నాయకులు డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సాయి చంద్‌కు నివాళులర్పించిన కర్క నాగరాజు



కూకట్పల్లి, జులై 9(వాయిస్ టుడే) హైదరాబాద్ లోని జియస్ఆర్ కన్వెన్షన్‌లో ప్రముఖ గాయకుడు గిడ్డంగుల. చైర్మన్ కి.శే. సాయిచంద్ దశదిన సంస్మరణ సభలో పాల్గొని నివాళులు అర్పించిన ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు కర్కనాగరాజు, ఆర్గనైసింగ్ సెక్రటరీ జక్కుల అశోక్, వెంక్కన్న డాన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు పరిష్కారమే ధ్యేయం

### జూబ్లీహిల్స్ నియోజకవర్గం బిజెపి నాయకురాలు కీర్తి రెడ్డి




జూబ్లీహిల్స్ జూలై 9 (వాయిస్ టుడే): నియోజకవర్గంలోని ప్రజల సమస్యలను పరిష్క రించడం కోసం నియోజక ˊవర్గంలో పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లు జూబ్లీహిల్స్ నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ నాయకురాలు కీర్తి రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్స్ 65 లో ఏర్పాటు చేసి కార్యాలయాన్ని కేంద్ర మాజీ మంత్రి కిషన్ రెడ్డి సతీమణి కావ్య రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటివరకు సామాజిక సేవ కార్యక్రమాలలో ముందుంటూ వచ్చిన కీర్తి రెడ్డి నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం దృష్టి సారించడం అభినందనీయమని అన్నారు. ప్రజల కోసమే పని చేస్తున్నామని చెబుతున్న నాయకులు చేతలో అవి చూపడం లేదని అన్నారు. ఈ నేపథ్యంలోనే ప్రజలందరూ తమ సమస్యలను తెలుపుకునేందుకు కార్యాలయం తోడ్పాటు ఇస్తుందని చెప్పారు. ప్రజల ద్వారా తెలుసుకున్న సమస్యలను ఆయా శాఖల అధికారులకు తెలియజేసి పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు.

# బస్తీ సమస్యలపై విస్తృతంగా పర్యటించిన రాగిడి లక్ష్మారెడ్డి




మల్లపూర్, జులై 9 (వాయిస్ టుడే ) :ఈ రోజు ఉప్పల్ నియోజకవర్గం మల్లాపూర్ డివిజన్ అశోక్ నగర్ లో బస్తీ సమస్యలపై విస్తృతంగా పర్యటించిన ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి. గత నాలుగున్నర సంవత్సరాలుగా డివిజన్లో అభివృద్ధి పనులు చేపట్టకుండా ఎమ్మెల్యే రాబోయే నాలుగు నెలలు ఎన్నికలు ఉన్న సందర్భంగా కాలనీలో సందర్శిస్తూ సమస్యలను పరిష్కరిస్తామని తిరుగుతున్న నేపథ్యంలో ఉప్పల్ నియోజకవర్గంలో డివిజన్లో ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకత. అశోక్ నగర్ లో స్థానిక ఎమ్మెల్యే ప్రజల కష్టాలు ఉద్ధరిస్తామని చెబుతూ నాలుగున్నర ఏళ్ల తర్వాత పర్యటించడం జరిగింది, ఈ సందర్భంగా ప్రజలు వారి సమస్యలు వారి గోడు ఎందుకు తీర్చలేదని వెళ్తే ఎమ్మెల్యే పక్క దారిలో వెళ్లిపోయిన వైనం. అశోక్ నగర్ లో ప్రజలు పడుతున్న ఇబ్బందులు అన్ని ఇన్ని కావు ప్రతి ఇంటి ముందు డ్రైనేజీ పొంగిపొలుతూ రోడ్ల పరిస్థితి అద్వానంగా మారి గుంతల మయం అయిపోయి ప్రమాదాలు జరుగుతున్నాయి పొంగిపొర్లుతున్న డ్రైనేజీ వ్యవస్థ వల్ల ఇక్కడ ప్రజలు తీవ్ర విష జ్వరాలు, డెంగ్యూ, మలేరియా లాంటి ప్రాణాంతక వ్యాధులతో సతమతమవుతున్నారు.అక్కడ బస్తివాసులు ఎమ్మెల్యే పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ మళ్లీ ఎమ్మెల్యే వస్తే తరిమి వెళ్లగొడతామణి ఆగ్రహం వ్యక్తం చేశారు, మా బాధలు వర్ణానితం అటు ఎమ్మెల్యే వినడు స్థానిక కార్పొరేటర్ మా బాధలు వినడు ఎవరు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

ఎమ్మెల్యే తన సొంత డబ్బా కొట్టుకుంటూ తిరుగుతూ గత నాలుగున్నర సంవత్సరాల నుండి సమస్యలు పట్టించుకోకుండా ఫార్మ్ హౌస్ లో పడుకున్నాడు, మళ్లీ ఇవాళ ఎలక్షన్లు ముందుకు వచ్చేసరికి ఓట్లు అడగడానికి వస్తే ప్రజలు ఎమ్మెల్యేని గెదిమి గెదిమి కోడ్తామని హెచ్చరించారు.నా ఉసురు తాకుతాది అన్న మహిళ మల్లాపూర్ డివిజన్ అశోక్ నగర్ లో అధ్వానంగా మారిన డ్రైనేజీ వ్యవస్థ. డ్రైనేజీ మ్యాన్ హెూల్ లో పడిన మహిళకు తీవ్ర గాయాలై తన ఒక కాలిని కోల్పోయిన మహిళ ఆగ్రహంతో ఊగిపోతూ నా ఉసురు ఈ ఎమ్మెల్యేకి, కార్పొరేటర్ కి, ప్రభుత్వానికి తగులుతది అని ఆవేదన వ్యక్తం చేసిన మహిళ.ఏళ్లు గడుస్తున్నా మా ఈ బాధను గోడును పట్టించుకునే నాధుడు లేక ఇలాంటి దుస్థితి వచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేసిన మహిళ. మళ్లీ ఎమ్మెల్యే గాని కార్పొరేటర్ గాని అభివృద్ధి చేస్తామని వస్తే తడాఖా వారికి చూపిస్తామని హెచ్చరించడం జరిగింది. సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే స్థానిక కార్పొరేటర్ ప్రభుత్వ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు ఎక్కడి సమస్యలు అక్కడే నియోజకవర్గ స్థాయిలో వదిలేసి, అభివృద్ధిలో మేమే ముందు ఉన్నామని డబ్బా కొట్టుకుంటూ తిరుగుతున్న ఈ ఎమ్మెల్యేని కార్పొరేటర్ ని రాబోయే రోజుల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్తారని, రాగిడి లక్ష్మారెడ్డి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాచారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మెడల మల్లికార్జున్ గౌడ్, హౌసింగ్ బోర్డ్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ పొలిపాక అంజయ్య, చర్లపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ కార్పొరేటర్, డివిజన్ అధ్యక్షులు గడ్డం యాదగిరి, నెమలి అనిల్, స్టార్ రెడ్డి కే రాజేష్, తెలంగాణ రాష్ట్ర సేవాదళ్ నాయకులు సద్గుణ రావు, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఎస్ సి సెల్ అడ్వైజర్ పీజీ సుదర్శన్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వంజరి సంతోష్, ఉప్పల్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కప్పర సాయి గౌడ్, ఎండి రిజ్వాన్, కే బాలరాజు గౌడ్, ఎం బాలరాజు గౌడ్, డివిజన్ ఎస్టీ సెల్ అధ్యక్షులు మహేష్ నాయక్, మల్లాపూర్ ఎస్సీ సెల్ అధ్యక్షులు మనోహర్, భాను గౌడ్, నీరజారెడ్డి,ప్రభాకర్ రెడ్డి, గుడిసె సాయి గౌడ్, టిల్లు ముదిరాజ్, ఉప్పల్ నియోజకవర్గం బి బ్లాక్ మైనారిటీస్ వైస్ చైర్మన్ జహీరుద్దీన్, రాంపల్లి సాయి గౌడ్, చందు యాదవ్ మల్లేష్ యాదవ్, శ్రావణ్ కుమార్, అల్లు మదన్, అజీజ్, మజీద్, సోను, కార్తీక్, గార కిరణ్, విను యాదవ్, దిలీప్, శంకర్, ముని బేగం, భారతమ్మ, లీలావతి, సుజాత నాయక్, లక్ష్మి, శివలక్ష్మి, ఖయ్యూం, సన్నీ గౌడ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.



## కొత్త నర్సమ్మ దశ దిన కర్మకు నివాళులు అర్పించిన కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి చామకూర మల్లరెడ్డి

చెంగిచెర్ల, జులై 9 (వాయిస్ టుడే) : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మి గౌడ్ అత్తగారు (కొత్త రవి గౌడ్ మాతృమూర్తి) నర్సమ్మ దశదిన కర్మ కార్యక్రమంకు హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో భాగంగా కార్పొరేటర్ కొత్త చందర్ గౌడ్ పాల్గొన్నారు.

## బోడుప్పల్‌లో ఆగస్టు 6న బోనాలు

### మేయర్ సామల బుచ్చిరెడ్డి



బోడుప్పల్, జులై 9 (వాయిస్ టుడే): బోడుప్పల్ నగర పాలక సంస్థ యందు మేయర్ సామల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో బంగారు మైసమ్మ గుడిలో కార్పొరేటర్లు, కో అప్షన్ సభ్యులు, నగర పెద్దల సమక్షంలో బోనాల జాతర కొరకు సమావేశమై జూలై 30 నాడు వనభోజనాలు మరియు ఆగస్టు 6న బోనాలు, 7న రంగం కార్యక్రమం ద్వారా అమ్మవారి భవిష్యవాణి ఉంటుందని పెద్దల సమక్షంలో ప్రకటించారు. కార్యక్రమం తదితర నాయకులు పాల్గొన్నారు.

## మేడిపల్లి అమరవీరుల స్థూపం వద్ద సాయి చందుకు పుష్పాంజలి ఘటించి నివాళులర్పించిన మేయర్ జక్క వెంకట్ రెడ్డి




మేడిపల్లి జూలై 9 (వాయిస్ టుడే ): ఉద్యమకారుడు ప్రముఖ గాయకుడు రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ కి"శే " వేద సాయి చందు దశదినకర్మ సందర్భంగా పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అమరవీరుల స్తూపం వద్ద వారి చిత్రపటానికి మేయర్ జక్క వెంకట్ రెడ్డి మరియు పిర్జాదిగూడ గుడా కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. వారి ఆకస్మిక మృతికి సంతాపం తెలుపుతూ కుటుంబ సభ్యులకు మనోధర్యాన్ని ప్రసాదించాలని భగవంతుని కోరుకుంటూ తెలంగాణ ఉద్యమంలో వారు చేసిన సేవలను కొనియాడుతూ జోహార్లు అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆపత్కాలంలో సాయి వర్మ హార్దిక సాయం




మేడ్చల్ ప్రతినిధి (వాయిస్ టుడే) జూలై 9: ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో ఉన్న అనుభూతి వెలకట్టలేనిదని సంతోష్ నగర్ నివాసితులు సోషల్ వర్కర్ సాయి వర్మ అన్నారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్ చౌరస్తా వద్ద ఉన్న బేకరీ ముందు సంతోష్ నగర్‌లో నివాసం ఉంటున్న లక్ష్మణ్ నాయక్ అనే యువకుడు మంగళవారం రోడ్డు ప్రమాదానికి గురి కావడం జరిగింది ఈ దుర్ఘటనలో లక్ష్మణ్ నాయక్ తలకు తీవ్రమైన గాయం కావడంతో నిమ్స్ ఆసుపత్రిలో వైద్యం పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న సోషల్ వర్కర్ సాయి వర్మ నిమ్స్ ఆసుపత్రికి వెళ్లి బాధితుడు లక్ష్మణ్ నాయక్‌ను కలిసి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నాడు. బాధితుడు నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి కావడంతో సగటు మనిషినీ ఆపదలో ఉన్నప్పుడు ఆదుకొని హక్కున చేర్చుకోవాలనే సఉద్దేశంతో సాయి వర్మ 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా బాధితుడు లక్ష్మణ్ నాయక్ వారి కుటుంబ సభ్యులు ఆర్థిక సాయం అందించినందుకు సాయి వర్మ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## నాలుగో రోజుకు చేరిన పంచాయితీ కార్మికుల సమ్మె

అశ్వాపురం జులై 9 (వాయిస్ టుడే న్యూస్) అశ్వాపురం మండల గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె నాలుగో రోజుకు చేరడంతో ఆదివారం రోజున జిల్లా జేఏసీ చైర్మన్ ఏజె రమేష్ సందర్శించి కార్మికుల న్యాయమైన కోరికలను ప్రభుత్వం వెంటనే పరిష్కారం చేయాలని ,అదే విధంగా మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, మరియు ప్రమాద వశత్తు మరణించిన కార్మికుల కుటుంబానికి 10 లక్షలు ఇవ్వాలని, 51 జిఓ సవరించి సిబ్బందికి పిఎఫ్ ,ఈఎస్ఐ, మరియు ఆరోగ్య ప్రమాద బీమా గ్యారంటి ఇవ్వాలని అతను ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శివ ,గౌరవ అధ్యక్షుడు రామచంద్రయ్య, మరియు మండలంలోని గ్రామపంచాయతీల సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## ఘనంగా మహంకాళి బోనాల పండగ



కామారెడ్డి జిల్లా జులై 09(వాయిస్ టుడే ప్రతినిధి): దోమకొండ మండల కేంద్రంలో చాముండేశ్వరి ( మహంకాళి) ఆలయంలో బోనాల పండుగ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో పూలతో అందంగా అలంకరించారు ఉదయం ఆలయంలోని అమ్మవారికి అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక అలంకరణ చేశారు అనంతరం ఆలయం నుండి ఘటం ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు గ్రామ సరిహద్దుల నుండి అమ్మవారి ప్రతిమను తింపుతు ఊరేగించారు అనంతరం ఆల ఆవరణలో రంగం ఎక్కుట కార్యక్రమం నిర్వహించారు పచ్చి కుండపై మహిళ నిలబడి భవిష్యవాణి వినిపించారు అనంతరం ఆవరణలో గావు కార్యక్రమం నిర్వహించారు ప్రతి ఒక్కరు ఇంటి నుంచి అందంగా అలంకరించిన బోనాలను డప్పు చప్పుల్లతో ప్రధాన వీధుల గుండా ఆలయానికి చేరుకుని అమ్మవారి సమర్పించారు.

# ఈ ఏడు వర్షాలు బాగా కృషి పంటలు బాగా పండాలి.. భువనగిరి పట్టణ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి: పోత్నక్ ప్రమోద్ కుమార్

### భువనగిరి పట్టణంలో ఆషాడ మాస బోనాల సంబురాలు ప్రారంభం



భువనగిరి, జూలై 9 (వాయిస్ టుడే ప్రతినిధి):- భువనగిరి పట్టణంలో ఆషాడం మాస బోనాల సంబరాలు ప్రారంభమయ్యాయి. ఇదే క్రమంలో బాహర్ పేట్ పోచమ్మ ఆలయం వద్ద జరిగిన బోనాల పండుగలో శివసత్తులతో ఆటపాటలతో బోనాలు ఘనంగా జరిగాయి. ఈ బోనాల వేడుకల్లో పాల్గొన్న పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ పాల్గొన్నారు. పట్టణంలో ఆషాడమాస బోనాల జాతర సంబరాలు ఆదివారం రోజు పట్టణ%శీ%లోని బహార్ పేట్ పోచమ్మ ఆలయం వద్ద ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడ బహర్ పేట వాస్తవ్యులు పోత్నక్ వేణు గోపాల్ ఆధ్వర్యంలో ప్రారంభమైన బోనాల జాతర సంబరాలలో శివ సత్తుల ఆటలు,శిగాలు, డప్పు వాయిద్యాలు,మహిళల బోనాలు ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. పట్టణంలోని శంకరయ్య హెూటల్ బొడ్రాయి వద్ద నుండి ప్రారంభమైన ఊరేగింపు బాహర్ పేటలోని పోచమ్మ నూతన ఆలయం వరకు కొనసాగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ ఈ ఏడు వర్షాలు బాగా కురిసి పంటలు బాగా పండాలని,భువనగిరి పట్టణ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని,ప్రజలంతా అనారోగ్యాలకు దూరమై ఆరోగ్యంగా జీవించాలని రాష్ట్రం దేశం మొత్తం అభివృద్ధి పథంలో నడవాలని రాష్ట్ర దేశ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రత్యేకంగా ప్రార్థించినట్టు ఆయన తెలిపారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఈరపాక నరసింహ,యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సి విభాగం అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్, ఆలయ కమిటీ సభ్యులు కాలేర్ వినోద్ ,పోత్నక్ ఆంజనేయులు, మాటురి శ్రీనివాస్, కాల్య కిషోర్, బజరంగ్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



# కరీంనగర్ రాంనగర్ మున్నూరు కాపు ఆధ్వర్యంలో.. ఘనంగా పోచమ్మ బోనాలు

కరీంనగర్ టౌన్, జూలై 09( వాయిస్ టుడే): కరీంనగర్ పట్టణంలో భగత్ నగర్, రాంనగర్ డివిజన్ మున్నూరు కాపు సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల జాతరలో స్థానిక బీసీ సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, నగర మేయర్ యాదగిరి సునీల్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అన్ని కులాలకు, వారి సాంస్కృతి సాంప్రదాయాలకు విలువలు ఇస్తు రాష్ట్రంలో ప్రజలు అన్ని పండుగలు ఘనంగా జరుపుకునే లా ఏర్పాట్లు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బారసా నగర అధ్యక్షులు చల్లా హరిశంకర్ కార్పొరేటర్లు తోట రాములు, బోనాల శ్రీకాంత్ పాల్గొన్నారు.

# బోనమెత్తిన సభాపతి పోచారం



కామారెడ్డి జిల్లా:జూలై 09(వాయిస్ టుడే ప్రతినిధి): బాన్సువాడ నియోజకవర్గం రుద్రూర్ మండల కేంద్రంలో గ్రామస్తులు బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. సభాపతికి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. బోనాల పండుగ సందర్భంగా మహిళలు మంగళహారతులు ఆట పాటలతో బోనాల పండుగను సాంప్రదాయబద్ధంగా జరుపుకున్నారు. గ్రామస్తుల ఆటపాటలతో సభాపతి మమేకమై బోనాన్ని ఎత్తుకొని మహిళలతో గ్రామంలో గ్రామ దేవతలకు మొక్కులను తీర్చుకొన్నారు. ఈ కార్యక్రమంలో బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటేశ్వర దేశాయ్, గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్, విండో అధ్యక్షులు సంజీవరెడ్డి, జడ్పిటిసి సభ్యులు గంగారం, మండల పరిషత్ అధ్యక్షురాలు, తెరాస పార్టీ నాయకులు పత్తి రాము, ఎల్ఐసి గంగన్న, పత్తి లక్ష్మణ్, కన్నె రవి, బాన్సువాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాసుల బాలరాజు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

# పరామర్శ



కోదాడ/జులై9 (వాయిస్టుడే) శ్రీ విద్య - కవిత విద్యాసంస్థల కరస్పాండెంట్ గద్దె రఘు తల్లి గద్దె సరస్వతిని పరామర్శించిన భారత రాష్ట్ర సమితి కోదాడ నియోజకవర్గ మాజీ ఇన్చార్జి కన్మంత రెడ్డి శశిధర్ రెడ్డి ... అనంతగిరి జెడ్పిటిసి కొనతం ఉమా శ్రీనివాస్ రెడ్డి, కోదాడ నియోజకవర్గ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు భాష బోయిన భాస్కర్, టి రామయ్య, రమేష్ , మూసి శ్రీనివాస్ , మల్లయ్య వేముల కృష్ణయ్య ధనుంజయ , తదితరులు పరామర్శించినారు..





# బిఆర్టియు కార్మిక సంఘ సమావేశం

హుజూర్నగర్ జూన్ 9 (వాయిస్ టుడే): ఆదివారం హుజూర్నగర్ పట్టణంలోని కార్మిక సంఘ భవన్లో బి. ఆర్ . టి. యు నియోజకవర్గ కార్మిక సంఘం అధ్యక్షులు పచ్చిపాల ఉపేందర్ మాట్లాడుతూ ఈరోజు వివిధ కార్మిక సంఘాల సమస్యల మీద చర్చించి ప్రతి ఒక్కరికి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించి స్థలం ఉన్న వారికి మూడు లక్షల రూపాయలు ఇంటి నిర్మాణం కొరకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల స్థలాలు , బీసీ బంద్ దళిత బంధు కార్మికులకు ప్రభుత్వ పథకాలు అందే విధంగా చూడాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో సైదులు వెంకన్న రాంబాబు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నేడు పి ఏ సి ఎస్ మహాజనసభ



రఘునాథపల్లి, జులై 09,(వాయిస్ టుడే): మండలంలోని కంచనపల్లిలో నేడు (సోమవారం)పి ఏ సి ఎస్ మహాజనసభ సమావేశం నిర్వహించడం జరుగుతుందని చైర్మన్ చీమలపాటి రవీందర్ తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... సోమవారం ఉదయం 10 గంటలకు నిర్వహించే సభకు పిఏసిఎస్ పరిధిలోని రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనీ పిలిపునిచ్చారు.



# కేంద్రంలో మరో మారు బీజేపీ ప్రభుత్వం వస్తుంది

**తెలంగాణలో కూడా ప్రజలు బీజేపీ ప్రభుత్వ ఏర్పాటు ఖాయం**

**బీజేపీ కామారెడ్డి అసెంబ్లీ ఇంఛార్జి కాటిపల్లి వెంకట రమణ రెడ్డి**

కామారెడ్డి జిల్లా జులై 09(వాయిస్ టుడే ప్రతినిధి): కామారెడ్డి పట్టణం 20, 21,22 వార్డులకు సంబంధించిన 20 మంది మహిళలతో పాటు 48 మంది బీజేపీ కామారెడ్డి అసెంబ్లీ ఇంఛార్జి కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ లో చేరడం జరిగింది.

ఈ సందర్భంగా బీజేపీ కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో మరో మారు బీజేపీ ప్రభుత్వం వస్తుందనీ తెలంగాణలో కూడా ప్రజలు బీజేపీ ప్రభుత్వ ఏర్పాటు ఖాయం అని అన్నారు. పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై బీజేపీ లోకి వచ్చే ప్రతి ఒక్కరికీ ఆహ్వానం తెలుపుతున్నానని అన్నారు. కామారెడ్డి నియోజకవర్గ పరిధిలో ప్రజా సమస్యలు ఎక్కడ ఉన్నా బీజేపీ కార్యకర్త వాళ్లకి అండగా ఉండాలని అన్నారు. ప్రజలతో పాటు ఎల్లప్పుడూ ఉంటేనే ప్రజలు బీజేపీ వైపు వస్తారని అన్నారు.




# 75సంవత్సరాలు పూర్తిచేసుకున్న ABVP ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

చేవెళ్ల..జులై 9(వాయిస్ టుడే)జాతీయ విద్యార్థి దినోత్సవం సందర్భంగా శంకర్పల్లి ABVP ఆధ్వర్యంలో పట్టణ మున్సిపాలిటీలోని ప్రధాన చౌరస్తా దగ్గర ABVP రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హర్షవర్ధన్ నాయక్ ABVP జెండాను ఆవిష్కరించారు. హర్షవర్ధన్ నాయక్ మాట్లాడుతూ ఏబీవీపీ సంస్థ 1949 జులై 9 న ఆవిర్భవించి నేటితో 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఏబీవీపీ ఐదు మందిచే మొదలుపెట్టి ఈరోజు ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఏర్పడి విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని నిరంతరం పోరాడుతూ అలాగే సామాజిక సేవలో కూడా భాగమై విద్యార్థి దశలోని నాయకత్వం లక్షణాలు నేర్పుతూ యువకుల్లో దేశభక్తి నింపుతూ నేడు ప్రపంచంలోని అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఏర్పడింది అన్నారు.ఈ కార్యక్రమంలో ఏబీవీపీ మండల్ కన్వీనర్ రాకేష్ నాయక్, హృషికేష్ గౌడ్,లోకేష్,కేశవ్,శ్రీపాల్, నితిన్,శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# పొన్నం ప్రభాకర్ హౌజ్ అరెస్టు, డబుల్ బెడ్రూం ఫ్లాట్ల వద్ద కవ్వం పల్లి,కోమటిరెడ్డి అరెస్టు

**భారీగా మోహరించిన పోలీసులు, పోలీసుల కండ్లు గప్పి చేరుకున్న నరేందర్ రెడ్డి**



కరీంనగర్ టౌన్, జూలై : 09( వాయిస్ టుడే): ఆరువందల డబుల్ బెడ్రూం ఫ్లాట్లు నాలుగు సంవత్సరాలు గడచినా పూర్తి చేయకుండా పేదల ఇండ్ల పై నిర్లక్షం వహిస్తున్న దానికి నిరసనగా అక్కడే వంటా వార్పు కార్యక్రమం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని అడ్డుకోవడానికి భారీగా పోలీసులు మోహరించి ఎక్కడికక్కడ అరెస్టులకు పాల్పడ్డారు. మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ ను హౌజ్ అరెస్టు చేసిన పోలీసులు,డిసిసి అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణను అరెస్టు చేసి సిటీసి కి తరలించారు. నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పోలీసుల కళ్ళు గప్పి ఎట్టకేలకు చింత కుంట డబుల్ బెడ్రూం ఫ్లాట్ల వరకు చేరుకున్నాడు. పోలీసులు అడ్డుకొని బలవంతంగా అరెస్టు చేశారు. అరెస్టు సమయంలో పోలీసులతో తోపులాట వాగ్వివాదం జరిగింది. అనంతరం నరేందర్ రెడ్డి తో పాటు నాయకులను కార్యకర్తలను సిటీసి కి తరలించారు.కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి,సమద్ నవాబ్,ఎండి తాజ్,శ్రవణ్ నాయక్, పులి ఆంజనేయులు,కొరివి అరుణ్ కుమార్,వెన్న రాజమల్లయ్య, గుండాటి శ్రీనివాస్ రెడ్డి,కమ్రొద్దిన్,ఎస్ఏ మోసిన్,కుర్ర పోచయ్య, లింగం పల్లి బాబు,షబానా మహమ్మద్,ఊరడి లత,ముల్కల కవిత, జ్యోతి రెడ్డి, బత్తినీ చంద్రయ్య బాలబద్రీ శంకర్,నేహాల్ అహ్మద్,మెతుకు కాంతయ్య, దన్న సింగ్, దీకొండ శేకర్, మామిడి సత్యనారాయణ రెడ్డి,తమ్మడి ఎజ్రా అరెస్ట్ అయ్యారు.




# నిరుపేద మహిళకు ఆపన్న హస్తం

కరీంనగర్ టౌన్, జూలై 09( వాయిస్ టుడే): అలయన్స్ క్లబ్ ఆఫ్ భగత్ నగర్ ఆధ్వర్యంలో కరీంనగర్ నగర మేయర్ సునీల్ రావు చేతులమీదుగా ఒక నిరుపేద మహిళకు బియ్యం బ్యాగు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్బు అధ్యక్షులు పండుగ నాగరాజు, ప్రధాన కార్యదర్శి కటకం సుధాకర్, విడీజీ 2 శ్రీనివాస్ గాంధీ, ఉపాధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి , పిఅర్వో గుడాల కృష్ణ, గీకురు ఆంజనేయులు , వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



# వాగు నుంచి దాసరి దొడ్డి గ్రామానికి త్రాగునీరు

**పైపులైను ప్రారంభించిన మక్తల్ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి**

మక్తల్ జులై 09 (వాయిస్ టుడే): మక్తల్ మండలంలోని దాసరి దొడ్డి గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా నీటి ఎద్దడి తీవ్రంగా ఉంది త్రాగునీటి పథకం ద్వారా మిషన్ భగీరథ నీరు వస్తున్నప్పటికీ నీరు సరిపోవడం లేదని గ్రామస్తులు పలమార్లు స్థానిక సర్పంచ్ దీవంగత గుళ్ల మారెప్పకు విన్నవించారు, సర్పంచ్ స్థానిక ఎమ్మెల్యేకు పలుమార్లు పదేపదే చెప్పడంతో వెంటనే స్పందించిన మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి తన సొంత నిధులతో వర్కుర్ వాగు నుండి దాసరి దొడ్డి గ్రామానికి దాదాపు రెండు కిలోమీటర్ల వరకు పైప్ లైన్ వేయించి వాగులో మోటర్ ఏర్పాటు చేసి త్వరలోనే గ్రామానికి మీరు అందించడం కొరకు మండల పార్టీ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డిని అక్కడకు పంపి నేడు వాగు నుండి గ్రామానికి త్రాగునీటి కొరకు పైప్ లైన్ కు భూమి పూజ చేసి ప్రారంభించారు, గత కొన్ని రోజులుగా ఉన్న ఈ సమస్యను వెంటనే తీర్చడం కొరకు వేగంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే తెలిపినట్టు స్థానిక గ్రామస్తులు తెలిపారు, కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిన్నదాసరి నర్సింలు ఉపసర్పంచ్ వడ్వాట్ రంగప్ప దివంగత సర్పంచ్ కుమారుడు రాజు శ్రీ వెంకటేష్ జి శీను వాబన్న నారాయణ ఎం వెంకటేష్ ఎం నర్సింలు ఎం దేవేంద్రప్ప కే వెంకటేష్ కే అంజనేయులు ఎం ఆంజనేయులు శంకర్ సి వెంకటేష్ తదితరులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.





# మంచారెడ్డి ఎస్సై సంతోష్‌కుమార్‌కు సీఐ గా పదోన్నతి

**శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ నాయకులు**

కామారెడ్డి జిల్లా:జులై 09(వాయిస్ టుడే ప్రతినిధి): కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం ఎస్సై సంతోష్ కుమార్ కు సిఐగా పదోన్నతి లభించింది పోలీస్ స్టేషన్లో విధులు సక్రమంగా నిర్వహించారు ప్రజలతో మమేకమై ప్రజలతో మంచి సంబంధాలు రాత్రింబవళ్లు కష్టపడి మంచి గుర్తింపు తెచ్చారు నీతి నిజాయితీ మారుపేరు ఎస్సై సంతోష్ కుమార్ కు ఈరోజు మాచారెడ్డి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నునావత్ గణేష్ నాయక్ యూత్ అధ్యక్షులు చెల్లాపురం రాజిరెడ్డి గ్రామ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి గంగా నర్సింలు ప్రకాష్ రమేష్ చంద్రు నాయక్ కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

# మాచారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నునావత్ గణేష్ నాయక్ ఎన్నిక




కామారెడ్డి జిల్లా:జులై 09(వాయిస్ టుడే ప్రతినిధి): కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రెండోసారి ఎన్నికైన మాచారెడ్డి మండలం - కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నునావత్ గణేష్ నాయక్ కు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి నియామక పత్రాము అందజేసిన మాజీ మంత్రి మహమ్మద్ షబ్బీర్ అలీ, షబ్బీర్ అలీ మాట్లాడుతూ మీరు ప్రతి గ్రామంలో కాంగ్రెస్ గ్రామ కమిటీలు వేయాలని ఆదేశించారు కాంగ్రెస్ పార్టీ కోసం ఇప్పటి నుండి మూడు నెలలు కష్టపడి పని చేయాలని పలు సూచనలు చేశారు కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు దిశా నిర్దేశం చేశారు. త్వరలో పూర్తిగా మండల కమిటీ ప్రకటిస్తామని అన్నారు. జిల్లాలోని నియోజకవర్గంలో మండల కమిటీలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అందరికీ అవకాశం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్ టిపిసిసి సెక్రటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు మద్ది చంద్రకాంత్ రెడ్డి రాష్ట్ర యువజన సెక్రటరీ ఇలియాస్ ఓబీసీ జిల్లా అధ్యక్షులు పుట్నాల శ్రీనివాస్ యాదవ్ జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు నౌసిలాల్ నాయక్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు కాలేబ్ తదితరులు పాల్గొన్నారు.



# ఐవీఎఫ్ రాష్ట్రస్థాయి ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్న డాక్టర్ బాలు

కామారెడ్డి జిల్లా:జులై 09 (వాయిస్ టుడే ప్రతినిధి): ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) ఏర్పాటుచేసి 10 సంవత్సరాలు పూర్తి అయినందున హైదరాబాదులో దశాబ్ది వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో భాగంగా గత సంవత్సరం తలసేమియా చిన్నారుల కోసం 1073 యూనిట్ల రక్తాన్ని, వ్యక్తిగతంగా 70 సార్లు రక్తదానాన్ని అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి కావలసిన రక్తాన్ని సకాలంలో అందజేస్తూ ప్రాణదాతగా నిలిచిన ఐవీఎఫ్ సేవాదళ్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు కు ఐవీఎఫ్ రాష్ట్ర స్థాయి ఉత్తమ సేవా పురస్కారాన్ని జాతీయ అధ్యక్షుడు అశోక్ అగర్వాల్, జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తా లు బంగారు పతకం, మెమొంటోలతో సన్మానించడం జరిగింది.

# విద్యారంగ సమస్యలు పరిష్కారం కోసం జూలై 12న పాఠశాలలు, ఇంటర్ కళాశాలలు రాష్ట్ర వ్యాప్తంగా బంద్

## లెఫ్ట్ స్టూడెంట్స్ యూనియన్స్ పిలుపు

కామారెడ్డి జిల్లా:జులై 09(వాయిస్ టుడే ప్రతినిధి) విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ ఈ నెల 12 న రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు, ఇంటర్ బంద్ నిర్వహిస్తున్నట్లు కామారెడ్డి జిల్లా కేంద్రంలో వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ బంద్ లో విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని వామపక్ష విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చాయి. ఈ సందర్భంగా పీ డి ఎస్ యు రాష్ట్ర కోశాధికారి జి సురేష్, ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షుడు ముదాం అరుణ్, మాట్లడుతు రాష్ట్రంలో కార్పొరేట్, ప్రైవేట్ ఫీజులు దందా కోనసాగుతున్న ఇప్పటికీ ప్రభుత్వం వాటి నియంత్రణ కోసం ఎలాంటి చర్యలు తీసుకోలేదని మంత్రులు ఉపసంఘం, తిరుపతిరావు కమిటీ రిపోర్ట్ బహిర్గతం చేయకపోవడం చూస్తే ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అనూకులంగా వ్యవరిస్తున్నట్లుగా ఉందని అన్నారు. విద్యాసంవత్సరం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా యూనిఫామ్ ఇవ్వలేదు, కోన్ని టైటిల్స్ పాఠ్యపుస్తకాలు పంపలేదు, చదువులు చెప్పే టీచర్లు లేరు, పారిశుద్ధ్య కార్మికులు లేరు ,అనేక సమస్యలతో విద్యాసంవత్సరం ప్రారంభమైన నిర్దిష్టమైన చర్యలు ప్రభుత్వం




తీసుకోవడం లేదు. త్రాగునీరు, మధ్యాహ్న భోజనం బిల్లుల పెండింగ్, మూత్రశాలలు, సరైన మౌళిక సదుపాయాలు లేక ప్రభుత్వ విద్యారంగం గోల్లుమంటుంది. మన ఊరు-మనబస్తీ-మనబడి నిధులు గుత్తేదారులు తూతూమంత్రంగా మాత్రమే పనులు జరిగాయి కానీ ఎక్కడ సరిగ్గా పాఠశాలలకు ఉపయోగ పడింది లేదు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం హామీ అందని ద్రాక్షగా మారింది. ఇంటర్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఇంకా అందివ్వలేదు. లెక్చరర్స్ లేరు. ఎక్కడ సమస్యలు అక్కడే ఉన్నాయి. రాష్ట్రంలో గత నాలుగేళ్ల నుండి ఫీజు రీయంబర్స్ మెంట్స్ & స్కాలర్ షిప్స్ 5,177 కోట్లు పెండింగులో ఉన్నాయి. వాటిని కనీసం విడుదల చేయడం లేదు. గురుకులాలు, కెజిబివిలు, ఇంటర్ కళాశాలలుగా అఫ్ గ్రేడ్ చేసిన కెజిబివిలు భవనాలు లేక అర కోర సౌకర్యాలతో అద్దె భవనాల్లో నడుస్తున్నాయి. వాటికి నిధులు లేవు, లెక్చరర్స్, టీచర్స్ లేరు. నాణ్యమైన భోజనం లేక ఫుడ్ ఫాయిజాన్స్ అవుతున్న ఘటనలు కో కొల్లలు గా ఉన్నాయి.

రాష్ట్రంలో భారీ సంఖ్యలో టీచర్,లెక్చరర్స్ ఖాళీలు ఉన్నాయి. వాటి భర్తీ చేయడం లేదు, ఒక్క డిఎస్సీ ఇప్పటివరకు వేయలేదు. అందుకే ఈ సమస్యలను పరిష్కారం చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులను కదిలించి బంద్ నిర్వహిస్తున్నామని ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్యలు పరిష్కారం చేయాలని అన్నారు. అన్ని జిల్లాలో బంద్ విజయవంతం చేయాలని విద్యార్థి లోకానికి వామపక్ష విద్యార్థి సంఘాలు పిలుపునిస్తున్నాయి. కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షుడు అల్తాఫ్ ,పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి మోజీరామ్ ,ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా కన్వీనర్ శివ ,ఏ ఐ ఎఫ్ డీ ఎస్ జిల్లా అధ్యక్షుడు ఫయాజ్, పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు సరి చంద్ ,జిల్లా కార్యదర్శి అనిల్, జిల్లా నాయకులు సచిన్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ నాయకుల అక్రమ అరెస్టును ఖండిస్తున్నాం

## కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు సిరిపురం నాగప్రసాద్

## కొత్తపల్లి మండల శాఖ నాయకులు పంజాల స్వామి గౌడ్

కరీంనగర్, జులై 09 (వాయిస్ టుడే): కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యులు పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని కొత్తపల్లి మండల కేంద్రం చింతకుంట గ్రామంలో నిర్మించబడిన డబల్ బెడ్ రూమ్ ల సందర్శన సందర్భంగా కొత్తపల్లి మండల శాఖ నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేసారు. ఈ సందర్భంగా సిరిపురం నాగప్రసాద్ మాట్లాడుతూ డబల్ బెడ్ రూమ్ ఇండ్ల మీద ప్రశ్నించినందుకు కరీంనగర్ శాసనసభ్యులు పౌరసరఫరాల శాఖ మంత్రి 15 సంవత్సరాలుగా శాసనసభ్యులు కొనసాగుతూ నియోజకవర్గంలో నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వడంలో విఫలం అయ్యారని, కాంగ్రెస్ శ్రేణులను అక్రమంగా అరెస్టు చేసి ఒక తీవ్రవాదుల నిర్బంధాలు పెడుతూ అనుచి వేయాలని చూస్తున్నారు పేద ప్రజలకు ఎప్పుడూ అండగా ఉండేది కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కార్యకర్తలని ప్రజల్లోకి తీసుకువెళ్లే క్రమంలో స్వరాష్ట్ర పేరుతో కరీంనగర్లో ఒక నియంత పాలనను సాగుతుందని పోలీసులను అడ్డం పెట్టుకొని ఈ రాజకీయాలు ఇంకెన్ని రోజులు చేస్తావ్ ప్రజలు నీలో వ్యతిరేకంగా ఉన్నారని నీకు అర్థమైంది అందుకే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నావు నీకు దమ్ము ధైర్యం ఉంటే మాతోని డబల్ బెడ్ రూమ్ ఇండ్లపైన చర్చకు సిద్ధమా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నిరుపేదలకు ఎన్ని ఇండ్లు ఇచ్చాము మేము లెక్కతో సహా చెప్పుదాం నువ్వు శాసనసభ్యుని గా నిర్వహించి ఎంతమంది ఇండ్లకు ఇచ్చినావో లెక్క చెప్పాలి వెంటనే నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేసినం లేని పక్షంలో ఇలానే ఆందోళన కార్యక్రమాలు మరో ఎన్నో ఉంటాయి నువ్వు పోలీసులతో ఎన్ని రోజులు ఆపుతావు మేము చూస్తాం అని మండిపడ్డారు. ఈ అరెస్టు లో కొత్తపల్లి మండల శాఖ నాయకులు పంజాల స్వామి గౌడ్, బీసీ సెల్ అధ్యక్షులు రుద్ర మనోహర్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు బానోత్ శ్రవణ్ నాయక్, కొత్తపల్లి పట్టణ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నాయకులు బూస ప్రశాంత్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెల్లి గంగయ్య, ఆరే మల్లేశం, జెట్టి సత్యనారాయణ, దావు ప్రభాకర్, ఓరుగంటి చంద్రయ్య, జంగిలి రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# 12న రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్

## వామపక్ష విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ సమితి




కరీంనగర్ జూలై 09(వాయిస్ టుడే )తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ సమస్యల పరిష్కారించకుండ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖ రికి నిరసనగా ఈనెల 12వ తేదీన వామపక్ష విద్యార్థి సంఘా ల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు, జూనియర్ కళాశాలల బంద్ నిర్వహిస్తున్నట్లు విద్యార్థి సంఘాల ఐక్య కార్యచరణ సమితి నాయకులు తెలిపారు. కరీంనగర్ లోని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యాలయంలో ఆదివారం వామపక్ష విద్యార్థి సంఘాల సమావేశం ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్ అధ్యక్షతన జరిగింది.

ఈ సమావేశంలో గవ్వ వంశీధర్ రెడ్డి (ఏఐఎస్బి) రామారపు వెంకటేష్, మచ్చ రమేష్ (ఎఐఎస్ఎఫ్), గజ్జెల శ్రీకాంత్ (ఎస్ఎఫ్ఐ) రత్నం రమేష్ (పిడిఎస్ యు) అంగడి కుమార్ (పిడిఎస్ యు) సంఘాల నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సంక్షేమాన్ని పూర్తిగా విస్మరిస్తూ విద్యార్థుల పట్ల కక్ష్య పూరితంగా వ్యవహరిస్తున్నా దని విమర్శించారు. బడ్జెట్ లో నిధులు కేటాయించకుండా విద్యారంగంపై సమీక్ష చేయకుండా కెసిఆర్ విద్యార్థుల పట్ల చిన్నచూపు చూస్తున్నారన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో ఫీజుల దోపిడి అరికట్టాలని ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలని, ప్రభుత్వ పాఠ శాలలు, కళాశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నా రు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్స్ సకాలం లో అందించాలని, మన ఊరు మన బడి పథకాన్ని రాష్ట్ర వ్యా , ప్తంగా అన్ని ప్రాంతాల్లో అమలు చేయాలన్నారు. పాఠశాల ల్లో, కళాశాలల్లో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టు లను భర్తీ చేయాలన్నారు. సంక్షేమ హాస్టళ్లల్లో, గురుకులాల ల్లో సొంత భవనాలు నిర్మించాలన్నారు. పెంచిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు, జూనియర్ కళాశాలల బంద్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ బంద్ విజయవంతానికి విద్యార్థులు, తల్లితండ్రులు, విద్యాసంస్థల యాజమాన్యాలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు కేశబోయిన రాము, మామిడిపల్లి హేమంత్, నూనవత్ శ్రీనివాస్, ఎస్ఎఫ్ఐ నాయకులు తిప్పారపు రోహిత్, రత్నం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# యువత మార్పు కోరుతూ కాంగ్రెస్ పార్టీలో చేరడం శుభపరిణామం: షబ్బీర్ అలీ

కామారెడ్డి జిల్లా:జులై09(వాయిస్ టుడే ప్రతినిధి) భిక్నూర్ మండల కేంద్రానికి చెందిన ముదిరాజ్ సంఘ సభ్యులు మరియు మండల కేంద్రానికి చెందిన యువకులు భారీ ఎత్తున మాజీ మంత్రి షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. షబ్బీర్ అలీ వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.

ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ..ఈరోజు పెద్ద ఎత్తున యువత మార్పు కోరుతూ కాంగ్రెస్ పార్టీలో చేరడం శుభపరినామాం కామారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోరుతూ కామారెడ్డి గత పది సంవత్సరాల నుండి అభివృద్ధికి నోచుకోకుండా 15 సంవత్సరాలు వెనుకకు వెళ్ళిపోయిన పరిస్థితుల్లో ఈ రోజు మేము కాంగ్రెస్ పార్టీలో మార్పు కోరి చేరాము అంటున్న యువత ఇలాగే ఎన్నికల వరకు ముందుకు సాగాలన్నారు. రాష్ట్రంలో ఏదైనా అభివృద్ధి జరిగిందంటే సిద్దిపేట,సిరిసిల్ల, గజ్వేల్ వారి కుటుంబ నియోజకవర్గాలు తప్ప ఏ నియోజకవర్గం కూడా అభివృద్ధి చెందలేదు. కామారెడ్డి ఏదైనా అభివృద్ధి చెందిందంటే కాంగ్రెస్ పార్టీ మరియు నా హయాంలోనే కామారెడ్డి అభివృద్ధి చెందింది అని అన్నారు. బిఆర్ఎస్ హయాంలో నియోజకవర్గం పూర్తిగా దోపిడీకి గురైంది. బిఆర్ఎస్ నాయకులు గ్రామాల వారిగా మండలల వారీగా పంచుకొని బందిపోట్ల వలె ఊర్లకు ఊర్లు దోచుకున్నారు. ఎక్కడ ఖాళీ ప్లాట్ గాని పేదల భూములు కనబడ్డ రాబందుల వలె దాడి చేసి కబ్జాలు చేసి భయభ్రాంతులకు గురిచేసి దోచుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ చూసినా బిఆర్ఎస్ ఎమ్మెల్యే లు బెదిరింపులు ఎమ్మెల్యేల మాట వినకపోతే అధికారులని



కూడా చూడకుండా వారిపై దాడి చేయడం చేస్తున్నారు.

ప్రశ్నించే వారిపై పోలీసు కేసులు పెట్టించి వారిని నోరు మూయిస్తున్నారు. ఈ ప్రభుత్వంలో పోలీసులు కూడా వారి పార్టీ కార్యకర్తల్లా పనిచేస్తున్నారు. అందరూ కలిసి ఈ రాక్షస పాలన అంతమొందించాలి. కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రం సస్యశ్యామలం కాంగ్రెస్ పార్టీ పేదల పెన్నిధి . ప్రజా సంక్షేమ పాలన అందిస్తుంది. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోకి రాగానే అందరికీ సంక్షేమ పథకాలు అందుతాయి. ఆడబిడ్డలకు 500 కే వంట గ్యాస్ సిలిండర్, రైతులకు ఎకరాకు 15000 రూపాయలు రైతులకు 12,000 పెట్టుబడి సాయం సంవత్సరానికి నిరుద్యోగులకు వృద్ధులకు వితంతువులకు వికలాంగులకు బీడీ వర్కర్లకు ఒంటరి మహిళలకు కల్లుగీత కార్మికులకు చేనేత కార్మికులకు ఏ బాధితులకు ఫైలేరియా డయాల్సిస్ పేషెంట్లకు నెలకు 4000 రూపాయలు పెన్షన్ రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఇందిరమ్మ ఇంటికి ఐదు లక్షల సాయం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ఐదు లక్షల ఉచిత చికిత్స, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ పథకాలను ప్రజలకు అందిస్తామని విటి గురించి గ్రామ గ్రామాన తిరిగి ప్రజలకు వివరించాలని కోరారు. కార్యక్రమంలో భిక్నూర్ మండల అధ్యక్షులు భీంరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మద్ది చంద్రకాంత్ రెడ్డి, భిక్నూర్ పట్టణ అధ్యక్షులు దయాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుదర్శన్, జిల్లా సీనియర్ నాయకులు లింబాద్రి, సిద్దగౌడ్, ఆంజనేయులు,రవి, కిరణ్ యువనాయకులు క్రాంతి, సాయికృష్ణ, నవాజ్, శ్రీధర్, సాజిద్, తతిదరులు పాల్గొన్నారు.

# మైసమ్మగడ్డలో ఘనంగా పోచమ్మ బోనాలు గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు

## బోనమెత్తిన మహిళలు, పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్,బీజేపీ మహిళా నేత శ్రావణి

జగిత్యాల బ్యూరో (,జులై 9,23)వాయిస్ టుడే:ఆషాడమాసంలో అన్నీ వర్గాల ప్రజలు గ్రామాదేవతలకు మొక్కులు చెల్లించి చల్లంగా చూడాలని, పంటలు సమృద్ధిగా పండి అందరిని ఆరోగ్యంగా ఉండేలా దీవించాలని నైవేద్యం పెట్టి ప్రత్యేక మొక్కులు చెల్లించుకుంటుందడంతో జగిత్యాల పట్టణంలో పోచమ్మ దేవాలయాల్లో మహిళలు సమర్పించిన బోనాల సందడి కనిపించింది.

జగిత్యాల జిల్లా కేంద్రంలోని పలు వార్డుల్లో మహిళలు పోచమ్మతల్లికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. జగిత్యాల మైసమ్మగడ్డ విద్యానగర్ వాసులు ప్రతి ఏటా ఆషాడమాసంలో గ్రామాదేవతలైన పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించిన పిదప మైసమ్మ, లక్ష్మీ దేవి తదితర దేవతలకు ఓడిబియ్యం పోసి ప్రత్యేక పూజలు చేస్తారు. అందులో భాగంగానే ఆదివారం మైసమ్మగడ్డ విద్యానగర్ వాసులు డీజేలు పెట్టి, డప్పు చప్పుళ్లతో ఇంటింటికి వెళ్లి మహిళలు భక్తి శ్రద్ధలతో వండి, పసుపు, కుంకుమలు, వేప కొమ్మలతో అందంగా అలంకరించిన బోనాలను ఎదుర్కొని వచ్చి ఒక్కచోట పెట్టి అక్కడినుండి మహిళలంతా బోనాలు నెత్తిన పెట్టుకొని నృత్యాలతో విద్యానగర్ నుండి అన్నపూర్ణ చౌరస్తా మీదుగా పోచమ్మవాడలో కొలువై ఉన్న పోచమ్మతల్లికి నైవేద్యం సమర్పించి మహిళలు, భక్తులు, పిల్లలు అందరూ మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు, స్థానిక కౌన్సిలర్ పద్మతో కలిసి జగిత్యాల మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి బోనం ఎత్తి మహిళల్తో కలిసి నృత్యం చేశారు.జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జగిత్యాల మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్ లు కార్యక్రమంలో పాల్గొనగా నిర్వాహకులు వారిని సన్మానించారు.జగిత్యాల రూరల్ ఎంపిపి పాలెపు రాజేంద్ర ప్రసాద్, రామాలయం చైర్మన్ కాశెట్టి తిరుపతి, నంచర్ల సింగిల్ విండో చైర్మన్ మంత్రి వేణుగోపాల్, మాజీ సర్పంచ్ అమిరిశెట్టి మల్లారెడ్డి,సింగారావు, జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, మోటల సాయిలు, బొడ్డు మల్లయ్య, చిన్నారెడ్డి, నిర్వాహకులు మోటల కృష్ణ, తాంద్ర సురేందర్,బల్గూరి రాజేశ్వర్ రావు, సత్యం గౌడ్,వేముల ప్రభాకర్ రెడ్డి, బట్టపెల్లి రాజేందర్, చుక్క వేణుగోపాల్,ఎన్నం నర్సింహారెడ్డి, సామ మోహన్ రెడ్డి, దేశవేణి శంకర్, తిర్మల్ రావు, అత్తినేని శంకర్, జంగిలి గంగాధర్,శ్రీనివాస్ రావు, చిరంజీవి, సిద్ధం మురళి, శ్రీపతి తిరుపతి, జంగిలి ధర్మేందర్,చిర్నెని శేఖర్, సజ్జనం గంగాధర్, భీష్మాచారి, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.




# జిల్లా ఇంటర్ పదవ తరగతి టాపర్లకు మరియు గౌడ విలేకరులకు సన్మానం

కామారెడ్డి జిల్లా జులై 09(వాయిస్ టుడే ప్రతినిధి) గౌడ బిడ్డలు పై చదువులు చదివి ఉన్నతమైన స్థానాల్లో ఉండాలి.. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను నెరవేర్చడానికి ప్రతి గౌడ బిడ్డ కృషి చేయాలి.. జై గౌడ సంఘం జాతీయ అధ్యక్షుడు వట్టికూడి రామారావు గౌడ్ జిల్లా ఇంటర్ పదవ తరగతి టా పరులకు మరియు గౌడ విలేకరులకు సన్మానం నేటి సమాజంలో చదువు ఎంతో గొప్పదని చదువులో ముందుంజలో ఉంటే గౌరవం లభిస్తుందని గౌడ బిడ్డలు పై చదువుల్లో రాణించాలని గౌడ కులస్తులు రాజకీయంగా ఆర్థికంగా ఎదగాలని జై గౌడ సంఘం జాతీయ అధ్యక్షులు వట్టికూడి రామారావుగౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎస్ ఆర్ కె డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో జై గౌడ సంఘం ఆధ్వర్యంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన గౌడ విద్యార్థిని విద్యార్థులకు, విలేకరులకు ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. చదువు ఉంటే ఏదైనా సాధించవచ్చునన్నారు. చదివే అన్నిటికీ మూలమని ,చదువు లేకపోతే నేటి యువత ఉద్యోగలలో రాజకీయాలలో రాణించడం కష్టమన్నారు. పై చదువులు చదివి ఉన్నత స్థానంలో ఉంటే ప్రతి ఒక్కరూ గౌరవిస్తారన్నారు. నేటి సమాజంలో చదువు ఎంతో ముఖ్యమన్నారు. గౌడ బిడ్డల కోసం హైదరాబాద్ లో గౌడ వసతి గృహం ఏర్పాటు చేసి గౌడ బిడ్డల పై చదువుల కు ప్రోత్సహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. పైసలు లేని నిరుపేద విద్యార్థినీ విద్యార్థులను చదివేందుకు ఆర్థికంగా ఆదుకుంటూ పై చదువులు అందిస్తూ ప్రోత్సహిస్తున్నట్లు ఆయన చెప్పారు .జిల్లాలో వివిధ గ్రామాలకు చెందిన పదవ తరగతి మరియు ఇంటర్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు శాలువాలతో సన్మానం చేసి మెమొంటోలను అందించారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను నెరవేర్చడానికి ప్రతి ఒక్క గౌడ బిడ్డ కృషి చేయాలి అన్నారు. ఈ సందర్భంగా జిల్లా జై గౌడ సంఘం నాయకులు వట్టికూడి రామారావు గౌడ్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ సంఘాల నేత గద్వాల్ ఎం వి ఐ చక్రవర్తి గౌడ్, జై గౌడ సంఘం జిల్లా అధ్యక్షు లు బొంబోతుల లింగాగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రంగోల్ల మురళి గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అనురాధ గౌడ్, జిల్లా జై గౌడ సంఘం ప్రతినిధులు బండారి సాయిరాం గౌడ్, అంకన్న గారి నాగరాజుగౌడ్, అంకన్న గారి శ్రీనివాస్ గౌడ్, మోత్కూరి రవికుమార్ గౌడ్, ఇందూరి సిద్ధా గౌడ్ ,మొగుళ్ళ రామా గౌడ్ ,గౌరారం ప్రకాష్ గౌడ్, కర్రోళ్ల శేఖర్ గౌడ్ ,యాదగిరి గౌడ్, జిల్లా విలేకరులు బొలిపెల్లి నర్సాగౌడ్, సిద్ధా గౌడ్, బాలా అర్జున్ గౌడ్, దశగౌడ్, నర్సాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మఠం బిక్షపతికి ఘన సన్మానం



పుల్కల్: ప్రత్యేక తెలంగాణ ఉద్యమం లో కీలక పాత్ర పోషించిన జాగృతి రాష్ట్ర కార్యదర్శి అయినా మఠం బిక్షపతి నీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఆయనకు రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమించడంతో ఆదివారం నాడు ఉల్కల్ మండల బి ఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు బేకరీ విష్ణయ్య మఠం బిక్షపతి నివాసానికి వెళ్లి శాలువా పూలమాల లు వేసి ఆయనకు ఘన సన్మానం చేశారు ఈ సందర్భంగా వి ష్ణయ్య మాట్లాడుతూ అతి చిన్న వయసులో రాజకీయ ప్రవేశం చేసి అంచెలంచెలుగా ఎదిగి బి ఆర్ ఎస్ పార్టీని బలోపేతం చేయడమే కాకుండా పార్టీ కోసం అహర్నిశలు కృషిచేసిన బిక్షపతి ఇలాంటి మరెన్నో పదవులు చేపట్టాలని వారు కొనియాడారు రాబోయే ఎన్నికల్లో మళ్లీ బి ఆర్ ఎస్ పార్టీ అధికారం చేపట్టడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పుల్కల్‌లో ఘనంగా బోనాల పండుగ

పుల్కల్: ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని ఆదివారం నాడు పుల్కల్ మండల కేంద్రంలో కుల మతాలకు అతీతంగా పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు భక్తిశ్రద్ధలతో గ్రామ పొలిమేరలో ఉన్న పోచమ్మ దేవాలయం వరకు గ్రామస్తులంతా కలిసి భారీ బోనాలతో డప్పు వాయిద్యాలతో బాణ సంచాలు కాలుస్తూ గ్రామ పొలిమేరలో ఉన్న పోచమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించారు అనంతరం పలువురు మాట్లాడుతూ ఈ సంవత్సరం రైతులు పచ్చని పంటలతో ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు ప్రతి ఒక్కరు జీవించాలని ఆ అమ్మవారిని వేడుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు దీంతో గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దప్పురి .శ్రావణ్ కుమార్. ఉప సర్పంచ్ కల్లపల్లి, నర్సింలు ఎంపీటీసీ శ్రీనివాస్ చారి అన్ని రాజకీయ పార్టీల నాయకులు గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఖరీఫ్‌కు సింగూరు జలాలు అందేనా?

## ఖరీఫ్ సాగుకు సిద్ధమవుతున్న రైతులు.. సింగూరు జలాల కోసం రైతుల ఎదురుచూపులు

**వర్షాలు కురిస్తేనే నీళ్లు వదులుతామంటున్న ఇరిగేషన్ అధికారులు**

**అయోమయంలో రైతులు**





పుల్కల్: ఉమ్మడి మెదక్ జిల్లాలో అతిపెద్ద ప్రాజెక్టు అయిన సింగూరు ప్రాజెక్టు అట్టి ప్రాజెక్టు నీటి సామర్థ్యం 29.9టీఎంసీలు ఈ ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి మెదక్ జిల్లాలోని రైతుల సాగు కోసం ఎడమ కాలువ ద్వారా 45 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తామని నాయకులు పదేపదే చెప్పినప్పటికీ ఈ సంవత్సరం రైతులు ఎక్కువ శాతం వరి పంట పైనే మక్కువ చూపుతున్నారు కానీ వర్షాకాలం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు చుక్క నీరు వదలక పోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు రాజకీయ నాయకులు మాత్రం ఇదిగో వస్తాయి అదిగో వస్తాయి అంటున్నారే తప్ప ఇప్పటివరకు పుల్కల్ ఉమ్మడి మండల పరిధిలోని పలు గ్రామాలలో కాలువలు లేక పోవడం ఉన్న కాలువలలోకి నీరు రాకపోవడం తో రైతులు ఇదివరకే మరి నారుమళ్లను సిద్ధం చేసుకున్నారు కొన్ని గ్రామాలలో చెరువుల కింద ఉన్న రైతులు దుక్కులు దున్నడం ప్రారంభించారు అయినా నెల రోజులు గడిచిన భారీ వర్షాలు పడకపోవడం తో ఉన్న బోరు బావుల ద్వారా కొందరు రైతులు వరి నాట్లు వేసేందుకు సిద్ధమవుతున్నారు మరికొందరు రైతులు సింగూరు కాలువపై ఆధారపడి వరి నారుమళ్లను సిద్ధం చేసుకున్నారు ప్రాజెక్టు అధికారులు ఎప్పుడూ నీరు వదులుతారో అట్టి నీటి కోసం రైతులు ఎదురుచూస్తున్నారు ఎడమ కాలువ మరమ్మత్తుల కోసం రాష్ట్ర ప్రభుత్వం వేల కోట్ల రూపాయలను వెచ్చించినప్పటికీ అట్టి కాల్వలను మరమ్మత్తులు చేయవలసిన అధికారులు ఇంతవరకు వారి జాడ లేకపోవడంతో పలు గ్రామాల రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు తమది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం అని పదేపదే ప్రజా ప్రతినిధులు పలు సందర్భాల్లో చెప్పినప్పటికీ ఇప్పటివరకు ఏ ఒక్క అధికారి రైతుల పట్ల పట్టించుకోకపోవడం దురదృష్టకరమని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పుల్కల్ ఉమ్మడి మండలంలోని రైతులు ఎక్కువ శాతం వరి పంట పై ఆధారపడి ఉన్నప్పటికీ ఇక్కడి రైతుల బాగోగులు చూసుకునే బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉన్నప్పటికీ కానీ రైతుల గురించి పట్టించుకోకపోవడం పై పలు గ్రామాల రైతులు ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి వెంటనే సింగూరు ఎడమ కాలువ ద్వారా రైతులకు సాగునీరు విడుదల చేయాలని ఆయా గ్రామాల రైతులు వేడుకుంటున్నారు ప్రస్తుతం ప్రాజెక్టులో 18 టీఎంసీల నీరు నిల్వ ఉంది.

**ఇరిగేషన్ అధికారుల వివరణ**

ఇట్టి విషయాన్ని ఇరిగేషన్ శాఖ ఏఈ నాగరాజు. మహిపాల్ ను వివరణ కోరగా. వారు మాట్లాడుతూ ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 29.9 టీఎంసీలు కానీ ఇప్పుడు ప్రాజెక్టులో కేవలం 18 టీఎంసీల నీ రు మాత్రమే నిల్వ ఉంది వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రాజెక్టులోకి భారి నీరు వస్తేనే ఎడమ కాలువ ద్వారా వ్యవసాయానికి నీరు వదిలే అవకాశం ఉంది ఒకవేళ ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోతే వ్యవసాయానికి నీరు వదలడం కష్టం అని ఇరిగేషన్ శాఖ అధికారులు చెబుతున్నారు.

## కోమటిరెడ్డి నరేందర్ రెడ్డిని అరెస్ట్ చేసిన పోలీసులు



కరీంనగర్ జూలై 09(వాయిస్ టుడే): 600 డబుల్ బెడ్రూమ్ ఫ్లాట్లు నాలుగు సంవత్సరాలు గడచినా పూర్తి చేయకుండా పేదల ఇండ్లపై నిర్లక్ష్యం వహిస్తున్న దానికి నిరసనగా అక్కడే వంటా వార్పు కార్యక్రమం చేపట్టిన కాంగ్రెస్ కార్య క్రమాన్ని అడ్డుకోవడానికి భారీగా పోలీసులు మోహరించి ఎక్కడికక్కడ అరెస్టులకు పాల్పడ్డారు. మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ను హౌజ్ అరెస్టు చేసిన పోలీసులు, డీసీసీ అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణను అరెస్టు చేసి సీటీసీకి తరలించారు. కాంగ్రెస్ నగర అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పోలీసుల కళ్లు గప్పి ఎట్టకేలకు చింతకుంట డబుల్ బెడ్రూమ్ ప్లాట్ల వరకు చేరుకున్నాడు. పోలీసులు అడ్డుకొని బలవంతంగా అరెస్టు చేశారు. అరెస్టు సమయంలో పోలీసులతో తోపులాట వాగ్వివాదం జరిగింది. అనంతరం నరేందర్ రెడ్డితో పాటు నాయకులను కార్యకర్తలను సీటీసీకి తరలించారు. అరెస్టయిన వారిలో కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, నమద్ నవాబ్. ఎండీ తాజ్, శ్రవణ్ నాయక్, పులి ఆంజనేయులు, కొరివి అరుణ్ కుమార్, వెన్న రాజమల్లయ్య. గుండా శ్రీనివాస్ రెడ్డి, కమ్రొద్దిన్, ఎసి మోసిన్, కుర్ర పోచయ్య, లింగంపల్లి బాబు, షబానా మహమ్మద్, ఊరడి లత, ముల్కల కవిత, జ్యోతి రెడ్డి, బత్తిని చంద్రయ్య బాలబద్రీ శంకర్, నేహాల్ అహ్మద్, మెతుకు కాంతయ్య, దన్న సింగ్, దీకొండ శేకర్, మామిడి సత్యనారాయణ రెడ్డి, తమ్మడి ఎజ్రా తదితరులున్నారు.



## ఘనంగా ఎస్ఐ సురేందర్ వీడుకోలు సన్మానించిన ప్రజాప్రతినిధులు

చిగురుమామిడి (వాయిస్ టుడే): గన్నేరువరం మండలంలో ఎస్సైగా 20 నెలలపాటు విశిష్ట సేవలు అందించి అన్ని వర్గాల వారి మన్నలను పొంది కరీంనగర్ కు బదిలీపై వెళ్తున్న ఎస్సై మామిడాల సురేందర్ ని ఆదివారం రోజున గన్నేరువరం లో ఏర్పాటు చేసిన వీడుకోలు సమావేశంలో చిగురుమామిడి జడ్పిటిసి గీకురు రవీందర్ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా రైతుబంధు జిల్లా సమితి అధ్యక్షులు, మాజీ బెజ్జంకి జడ్పిటిసి గూడెల్లి తిరుపతి తో కలిసి ఘనంగా శాలువా పుష్పగుచ్చంతో సన్మానించి వీడ్కోలు తెలపడం జరిగింది. ఏ ఉద్యోగియైన విధులు సక్రమంగా నిర్వహించినప్పుడే గుర్తింపు లభిస్తుందని తెలిపారు. ఎస్ఐ సురేందర్ గతంలో చిగురుమామిడిలో సైతం విధులు నిర్వహించి అందరి మన్ననలు పొందారని తెలిపారు. ఎస్సైగా విధులు నిర్వహిస్తూ పోలీస్ సంక్షేమ సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులుగా తన వంతు సేవలను చేయడం అభినందనీయం అన్నారు. అంతకుముందు మండలంలోని అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు జర్నలిస్టులు అధికారులు ఎస్సై సురేందర్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ హనుమాండ్ల మల్లారెడ్డి, లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సీనియర్ జర్నలిస్ట్ గాదే రఘునాథ్ రెడ్డి, మామిడాల శ్రీనివాస్, బోయిని కుమార్, అంజి తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్‌లో పోలీసుల విస్తృతంగా వాహనాల తనిఖీ

హుస్నాబాద్: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో సిఐ ఏర్రల కిరణ్ పర్యవేక్షణలో ఎస్సై మహేష్ ఆధ్వర్యంలో పోలీసులు విస్తృతంగా వాహనాల తనిఖీ చేపట్టారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లు, మల్లె చెట్టు చౌరస్తా, అంబేడ్కర్ చౌరస్తాలలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి సరైన వాహన ధ్రువపత్రాలు లేనివారికి జరిమానాలు విధించారు. వాహనాదారులు సరైన ధ్రువపత్రాలు కలిగి ఉండాలని మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ కిరణ్ తెలిపారు. త్రిబుల్ రైడింగ్, మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమని పేర్కొన్నారు. డ్రైవింగ్ లైసెన్స్, వాహనాల ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్ కాగితాలు సరిగా ఉండాలని, ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలన్నారు. పెండింగ్ లో ఉన్న ఈ చాలన్లు సకాలంలో చెల్లించాలన్నారు. హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేట ప్రాంతాల వాహనదారులు తప్పకుండా రోడ్డు రవాణా, ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని సూచించారు. సరైన ధ్రువపత్రాలు లేని 15 వాహనాలను పోలీస్ స్టేషన్ కు తరలించి, వాహనాదారులకు జరిమానాలు విధించి, కౌన్సిలింగ్ ఇచ్చి తిరిగి పంపించి వేశారు.



## శ్రీనివాస్ కుటుంబానికి నిత్యవసర సరుకుల వితరణ

రాజన్న సిరిసిల్ల జిల్లా జూలై 09: (వాయిస్ టుడే ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా నాగంపేట గ్రామానికి చెందిన కంకణాల శ్రీనివాస్ కొద్ది రోజుల క్రితం అనారోగ్య కారణాలతో మరణించడం జరిగింది. కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయిందని , గ్రామంలో విద్యుత్ శాఖ హెల్పర్ గా మంచి సేవలందించారని కాగా వారి కుటుంబానికి రుద్ర ఫౌండేషన్ వారు బియ్యం, నిత్యవసర సరుకులు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు చంద్రభూపాల్, మహిపాల్ రెడ్డి, భరత్, సంజీవ్, విజయ్, కిరణ్, రవి, రాజేశ్వర్ ఉన్నారు.

## ఈటిలో రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు సాధించిన కుమార్



దుబ్బాక (వాయిస్ టుడే) న్యూస్ జూలై 9, సిద్దిపేట జిల్లా దుబ్బాక ప్రభుత్వ జూనియర్ కళాశాల వోకేషనల్ కోర్స్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్(ఈటి) గ్రూప్ మొదటి సంవత్సర పరీక్షలో డి.సుకుమార్ అనే విద్యార్థి రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు సాధించాడు. శనివారం ఈ విద్యార్థి ని కళాశాల ప్రిన్సిపల్ పి.లక్ష్మణ్ నారాయణ, (ఈటి) గ్రూప్ లెక్చరర్ ఏ. తిరుపతి రెడ్డి అభినందించారు. మార్చ్ నెలలో జరిగిన వార్షిక పరీక్ష లో విద్యార్థి సుకుమార్ 500 మార్కులకు గాను 491 మార్కులు సాధించి. రాష్ట్ర స్థాయిలో రెండవ స్థానం పొందాడు జూన్లో నిర్వహించిన అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలలో ఇంప్రూవ్మెంట్ రాసి, 496 మార్కులు సాధించి, రాష్ట్రస్థాయిలో మొదటి స్థానం పొందాడు.

## ఎల్లారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీజేపీ పార్టీ నుండి బి.ఆర్.ఎస్ పార్టీలోకి భారీ చేరికలు



కామారెడ్డి జిల్లా జులై 09(వాయిస్ టుడే ప్రతినిధి) ఎల్లారెడ్డి నియోజకవర్గం తాడ్వాయి మండలము సంగోజీవాడి గ్రామ సర్పంచ్ లావణ్య, ముఖ్య నాయకుడు కృష్ణమూర్తి రావు మరియు గ్రామ పాలకవర్గ సభ్యులు అందరు మరియు 50 మంది కార్యకర్తలు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్, మండల BRS పార్టీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ పార్టీని వీడి BRS పార్టీలో చేరారు. ఎమ్మెల్యే సురేందర్ BRS పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. సిఎం కెసిఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు మరియు నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఆకర్షితులై BRS పార్టీలో చేరడం జరిగిందని ఎమ్మెల్యే సురేందర్ తెలిపారు. ఈకార్యక్రమంలో మండల BRS పార్టీ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, AMC చైర్మన్ సాయి రెడ్డి, సీనియర్ నాయకులు వెంకట్ రామ్ రెడ్డి, ఎంపీపీ కౌడి రవి, జెడ్పీటీసీ రమాదేవి నారాయణ, బొక్క నర్సారెడ్డి, DCMS డైరెక్టర్ కపిల్ రెడ్డి, వైస్ ఎంపీపీ నర్సింలు, ప్రభాకర్ రెడ్డి, ఎంపీటీసీ మంగారెడ్డి, రవీందర్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు రమేష్ రావు, సర్పంచ్ సంజీవ్ యాదవ్, రాజు యాదవ్, ప్రభాకర్ రావు, భుజంగ్ రావు తదితరులు పాల్గొన్నారు.



## అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆవిర్భావ దినోత్సవ మరియు జాతీయ విద్యార్థి దినోత్సవ వేడుకలు

పుల్కల్, జూలై 09(వాయిస్ టుడే ) పుల్కల్ మండల కేంద్రం లో విద్యార్థి పరిషత్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నేటికీ 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పుల్కల్ మండల కేంద్రంలో నగర కమిటీ ఆధ్వర్యంలో లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో నగర అధ్యక్షుడు కుమ్మరి రాజు విద్యార్థి పరిషత్ జెండాను ఎగురవేసి విద్యార్థులకు ఆవిర్భావ దినోత్సవ మరియు జాతీయ విద్యార్థి దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేశారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి పుల్కల్ నగర కార్యదర్శి వెంకట్ రెడ్డి, మరియు పుల్కల్ నగర కార్యదర్శి సాయి చరణ్ రెడ్డి కార్యవర్గ సభ్యులు మహేష్, నరేష్ మహేష్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




## కరపత్రం ఆవిష్కరిస్తున్న రాజిరెడ్డి

**డీటీఎఫ్ రజతోత్సవ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి**

**-డీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి. రాజిరెడ్డి**

కరీంనగర్ జూలై 09(వాయిస్ టుడే) డెమోక్రాటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డీబీఎఫ్) మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో అక్టోబర్ లో నిర్వహించే రజతోత్సవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని డీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి.రాజిరెడ్డి ఉపాధ్యాయులు, విద్యాభిమానులను కోరారు. ఆదివారం కరీంనగర్ లోని స్థానిక డీటీఎఫ్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు యాంసాని ఉమారాణి అధ్యక్షతన రాష్ట్ర రజతోత్సవ మహాసభల కరపత్రం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజిరెడ్డి మాట్లాడుతూ.. రెండున్నర దశాబ్దాలుగా 'వృత్తి నిబద్ధత సామాజిక బాధ్యత ఒక నినాదంగా డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు. డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రజతోత్సవ రాష్ట్ర మహాసభలను అక్టోబర్ లో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తుందని తెలిపారు. ఈ మహాసభల నిర్వహణకు ఉపాధ్యాయులు, విద్యాభిమానులు హార్ధికంగా, ఆర్ధికంగా సహకరించాలని, మహాసభలలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అనంతరం రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు రఘు శంకర్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యారంగానికి కేటాయించే నిధులను పెట్టుబడి రంగంతో పోల్చరాదని, విద్యారంగం సంక్షేమ రంగం కనుక ప్రభుత్వాలు అధిక నిధులు కేటాయించాలని కోరారు. రాష్ట్ర పూర్వ కార్యదర్శి కోహెడ చంద్రమౌళి మాట్లాడుతూ.. పీఆర్సీ కాలపరిమితి ముగిసినందున వెంటనే పీఆర్సీ కమిటీ వేసి 40శాతం మధ్యంతర భృతి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర పూర్వ ఆడిట్ కమిటీ కన్వీనర్ డి. ఏసురెడ్డి మాట్లాడుతూ.. వేతనాలు, పెన్షన్లు ప్రతినెల ఒకటో తేదీన చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యాంసాని ఉమారాణి, తూముల తిరుపతి, జిల్లా ఉపాధ్యక్షులు కానిగంటి రాజమౌళి, జిల్లా కార్యదర్శులు చకినాల రాంమోహన్, ఏ. దామోదర్, రాష్ట్ర కౌన్సిలర్లు తిరుపతి గౌడ్, వెంకటేశ్వర్ రెడ్డి, రాం కిరణ్, రవిందర్ రెడ్డి, మండలాల బాధ్యులు పాల్గొన్నారు.



## నవాబుపేటలో మహంకాళమ్మకు ఘనంగా బోనాలు

చిగురుమామిడి( వాయిస్ టుడే): కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలో మహంకాళి అమ్మకు ఆదివారం గ్రామస్తులు పెద్ద ఎత్తున బోనాలను నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రతి గడప నుండి మహిళలు అమ్మవారికి బోనాలు తీసుకొని డప్పు చప్పులతో గ్రామ శివారులోని మహంకాళి అమ్మ ఆలయానికి చేరుకొని అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని పంటలు బాగా పండాలని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు గూళ్ళ బాలయ్య కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుద్దాల ప్రవీణ్ కుమార్, కాంతాల రాజేందర్ రెడ్డి,ముదిరాజ్ సంఘం సోసైటీ అధ్యక్షుడు గుల్ల బాలయ్య,గుళ్ళ వెంకటేశం, పిల్లి రమేష్, గుల్ల ప్రసాద్,దామా శ్రీనివాస్,గూళ్ల రాజు, పిల్లి తిరుపతి, అన్నవేణి రవీందర్, పిల్లి శ్యామ్,వరికోలు అంజి సురేష్, కంది మహేందర్,పిల్లి రమేష్,పిల్లి వీరయ్య, గుళ్ల రాజయ్య, వరికోలు రవీందర్,గ్రామ ప్రజలు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## మిత్రులు ఆరోగ్యం కోసం భారీ ఆర్థిక సహాయం చేసిన మిత్రులు



దుబ్బాక (వాయిస్ టుడే) న్యూస్ జూలై 9, సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం రగోత్తంపల్లి గ్రామానికి చెందిన మిత్రుడు కాస్తి సురేష్ గత 6 నెలలుగా తన రెండు కిడ్నీలు ఫెయిల్ అయి అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ప్రస్తుతం వాళ్ల అమ్మ కిడ్నీ ఇస్తుంది కానీ ఆర్థిక స్తోమత లేక ఇబ్బందులు పడుతున్నారని బాల్య మిత్రులు దృష్టికి రావడంతో బాగా లేని మిత్రుడు కిడ్నీ మార్పిడి ఆపరేషన్ కి కావలసిన డబ్బుల కోసం బాధపడుతున్న మిత్రుడి కోసం మిత్రులు అందరూ చేసిన చిన్న ప్రయత్నానికి 77,700 సమీకరించి ఆపరేషన్ నిమిత్తం వాళ్ల సోదరుడికి హైదరాబాదులో ఇవ్వడం జరిగింది. ఇది ఎంతో గర్వించదగ్గ విషయం అని తెలిపారు. సహాయం అందించిన మిత్రులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదములు, మీరు మానవత్వంతో అందించిన మిత్రులకు తన సోదరుడు కృతజ్ఞతలు తెలిపారు. ఇందులో శ్రీకాంత్ ,రమేష్ ,మనోజ్ ,రాజు, యాదగిరి ,స్వామి, రమేష్ ,అశోక్, కుమార్, నరేష్ ,రాకేష్, రాజు, సంతోష్, చందు, తదితరులు ఉన్నారు.



## టిఆర్ఎస్ ప్రభుత్వ నమోదు భీమా రెండు లక్షల రూపాయలు చెక్కును అందజేసిన మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి


దుబ్బాక (వాయిస్ టుడే) న్యూస్ జూలై 9, సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండల పరిధిలో గల గత పది నెలల క్రితం దౌల్తాబాద్ ఆంధ్ర జ్యోతి రిపోర్టర్ కొలుపుల శ్రీనివాస్ మృతి చెందడంతో టిఆర్ఎస్ ప్రభుత్వ బీమా పథకం ద్వారా రెండు లక్షల రూపాయల చెక్కును మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా తన సతీమణి మహేశ్వరికి అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ దౌల్తాబాద్ సీనియర్ ఆంధ్ర జ్యోతి రిపోర్టర్ దొమ్మాట గ్రామానికి చెందిన కొలుపుల శ్రీనివాస్ మృతి చెందడం చాలా బాధాకరం అనే ఆయన కొనియాడారు తాను టిఆర్ఎస్ పార్టీకి తన వంతు సహాయంగా పనిచేసే పార్టీని ముందుకు నడిపిస్తూ జర్నలిస్టుగా కొనసాగుతూ ప్రజలకు చేదోడు వాదోడుగా నిలబడ్డాడని తెలిపారు కుటుంబానికి ఎప్పుడు అండగా ఉండి భరోసా కల్పిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు రణం శ్రీనివాస్ గౌడ్ సర్పంచుల ఫోరం అధ్యక్షురాలు పూజిత వెంకటరెడ్డి ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు బండారు దేవేందర్ దండోరా శివరాజ్ తుమ్మ శ్రీనివాస్ యాదగిరి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ విద్యార్థి సమైక్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా నిశాంత్ ఎన్నిక



పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ జులై9 (వాయిస్ టుడే): జాతీయ విద్యార్థి సమైక్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా కరీంనగర్ కి చెందిన తుమ్మ నిశాంత్ ని జాతీయ విద్యార్థి సమైక్య తెలంగాణ రాష్ట్రం సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు తుమ్మ నిశాంత్ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పట్ల పోరాటాలు చేస్తానని తెలిపారు,నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న జాతీయ విద్యార్థి సమైక్య మార్గదర్శకులు కొండ రామ్మోహన్, సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు..

## పోచమ్మ తల్లి బోనమెత్తిన చిన్నారి సుంక సహస్ర



పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ 9 (వాయిస్ టుడే): ఆషాడ మాసం సందర్భంగా ఎలిగేడు మండలం నర్సాపూర్ గ్రామంలో సీనియర్ జర్నలిస్ట్ ,టీ డబ్ల్యూ జె ఎఫ్ పెద్దపెల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి సుంక మహేష్ కూతురు చిన్నారి సుంక సహస్ర ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ఆదివారం నర్సాపూర్ గ్రామ పోచమ్మ తల్లి బోనం ఎత్తి అమ్మవారికి తీర్థ ప్రసాదాలు సమర్పించుకుంది. ఈ సందర్భంగా సుంక సహస్ర గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకుంటున్నాను అని, ఊరు, వాడలను సల్లంగ సూడు తల్లీ అని ఊరంత చల్లగా, పాడి పంటలు బాగుండాలని, అందరూ ఆరోగ్యంగా ఉండాలని పోచమ్మ తల్లికి మొక్కులు చెల్లించి కోరుకుంది. ఈ కార్యక్రమంలో సత్యమ్మ, వాసవి ,సాయి సత్యక్, శ్యామ్, రమ్య ,రుత్విక్ సాయి,అన్విత్ సాయి లు పాల్గొన్నారు.

## ఆషాడ మాసం సందర్భంగా ఎల్లమ్మ బోనాల పండుగ సంబరాలు

దుబ్బాక (వాయిస్ టుడే )న్యూస్ జూలై 9, సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పెద్ద గుండవెల్లి ఎల్లమ్మ దేవాలయంలో ఆషాడ మాసం సందర్భంగా బోనాల పండుగ జరుపుకుంటున్న ఈ సందర్భంగా దుబ్బాక బాలాజీ చైర్మన్ వడ్లకొండ శ్రీధర్ సతిసమేతంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. తరాల చరిత్రలో పురాతన కాలం నుంచి వస్తున్న ఆచరణలను సాంప్రదాయాలను పాటించి గ్రామదేవతలకు పూజ ఆచరించి అమ్మవారి ఆశీస్సులు తీసుకొని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని సంపదలతో భోగ భాగ్యాలతో విరజిల్లాలని అమ్మవారిని కోరుకుంటున్నాట్లు వడ్లకొండ శ్రీధర్ సుభద్ర దంపతులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పరశు రాములు వడ్లకొండ శ్రీధర్, దంపతులను ఘనంగా సన్మానించినారు ఆలయ కమిటీ క్యాషియర్ గూడ సంతోష్ రెడ్డి, చంద్రి, వేణు రెడ్డి, దుర్గారెడ్డి, పాల్గొన్నారు.

# అపరిశుభ్రతతోనే అనారోగ్యం

## వర్షాకాలం వచ్చిందంటే రోగాలతో ఆగమాగం.. పరిశుభ్రత లేకపోవడమే రోగాలకు కారణం

### సమన్వయ సమావేశాల ఊసే లేదు

### గ్రామాలలో కొరవడిన పారిశుధ్యం

పుల్కల్: వర్షాకాలం వచ్చిందంటే చాలు ఏ పృుడు ఏమి రోగాలు వస్తాయో ఎవరికి తెలియదు దీనికి కారణం గ్రామాలలో నెలకొన్న పారిశుధ్య లోపం వర్షాకాలంలో ముఖ్యంగా డెంగ్యూ మలేరియా లాంటి వ్యాధులు విజృంబిస్తాయి గ్రామాలలో ఉన్న మురికి కాలువలలో నీరు చేరడంతో అట్టి నీరు కలుషితమై పోవడం తో మలేరియా డెంగ్యూ వ్యాధులు మరియు టైఫాయిడ్ వంటి వ్యాధులు ఎక్కువగా వస్తుంటాయి గ్రామాలలో నివసిస్తున్న ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకొని తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ప్రతిరోజు త్రాగే నీరు అట్టి నీటిని కాచి చల్లార్చి వడబోసి నీరు త్రాగితే ఈ రోగాల బారిన పడకుండా జాగ్రత్త పడొచ్చు

### ముందస్తు చర్యలు శూన్యం


ఈ వర్షాకాలంలో వ్యాధులు సోక కుండా సంబంధిత శాఖల అధికారులు ముందస్తుగా ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు గ్రామ పంచాయతీలు. మండల ఆరోగ్య శాఖ లా సమన్వయ సమావేశాలు జరగడం లేదు మారుమూల గ్రామాలలో అపరిశుభ్రత నెలకొని దోమలు వృద్ధి



చెందుతాయి దీంతో ప్రజలు పలు రకాల రోగాల బారిన పడి ఆసుపత్రుల పాలైపోయి వేల రూపాయలను ఖర్చు చేసుకుంటున్నారు ప్రజలకు అవగాహన కల్పించే చర్యలు కానరాక పోవడంతో పీహెచ్ సి ల డాక్టర్లు వైద్య సిబ్బంది సీజనల్ వ్యాధిన పడకుండా తగిన జాగ్రత్తలు ప్రజలకు ముందస్తుగా అవగాహన కల్పించవలసిఉంది

### పుల్కల్ మండల వైద్యాధికారి. సాయి కిరణ్ వివరణ

ఇట్టి విషయాన్ని పుల్కల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి అయిన దాసరి సాయికిరణ్‌ను .వివరణ కోరగా వారు మాట్లాడుతూ ముఖ్యంగా గ్రామాలలో మురికి కాలువల లో నీరు ఎక్కువ రోజులు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు మురికి కాలువలను శుభ్రం చేసి అలాగే ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలని ఆయన అన్నారు అంతే కాకుండా ముఖ్యంగా దోమలు ఇండ్లలోకి చేరకుండా కిటికీలు తలుపులు దోమతెరలు ఏర్పాటు చేసుకోవాలి అని అన్నారు ముఖ్యంగా మనము



ప్రతిరోజు త్రాగే నీటిని కాచి చల్లార్చి వడపోసి న నీటిని ప్రతిరోజు తాగాలి ప్రజలకు జలుబు జ్వరం ఒళ్ల నొప్పులు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే అందుబాటులో ఉన్న వైద్య కేంద్రాన్ని సంప్రదించాలన్నారు కావున గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఈ వర్షాకాలం పోయేంతవరకు ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు పాటించి తమ విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని ఆయన అన్నారు.

## గంభీర్‌పూర్‌లో అంగరంగ వైభవంగా బోనాల పండుగ



తుబ్బాక (వాయిస్ టుడే) న్యూస్ జూలై 9, సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం గంభీర్ పూర్ గ్రామంలో ఆదివారం మహంకాళి బోనాల పండుగ సందర్భంగా అమ్మవారికి కుటుంబ సమేతంగా గ్రామ సర్పంచ్ కారికే భాస్కర్ ఓడి బియ్యం నూతన వస్త్రాలు అమ్మవారికి సమర్పించారు. గ్రామ ప్రజలందరూ ఆచరణ మాసంలో అందరూ ఆరోగ్యంగా సుభిక్షంగా ఉండి పాడిపంటలు బాగుండాలని మహంకాళి దేవికి మొక్కును చెల్లించడం జరిగింది. బైండ్ల పోతరాజులచే అంగరంగ వైభవంగా గ్రామస్తులు అందరూ కలిసి పండుగ వాతావరణం ఏర్పాటు చేశారు. అనంతరం గ్రామంలోని అందరూ వనభోజనాలు కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఆలయ కమిటీ అధ్యక్షులు కొక్కు అంజనేయులు ఉపాధ్యక్షుడు జాన్సన్ నర్సింలు, కార్యదర్శి జంగం రాజలింగం, కమిటీ సభ్యులు కలిసి జరుపుకున్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం మామిడి మోహన్ రెడ్డి



దుబ్బాక( వాయిస్ టుడే) న్యూస్ జూలై 9, సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గం దౌల్తాబాద్ మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన మధుర గళ్ళ రాములు కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన విషయం తెలుసుకొని దుబ్బాక నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు మామిడి మోహన్ రెడ్డి పరామర్శించి వారికి ఆర్థిక సహాయం చేశారు. మృతుడికి ఉండేందుకు కూడా ఇల్లు లేకపోవడం చాలా బాధాకరం మృతుని భార్య రామవ్వ ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా కుటుంబాన్ని ఆదుకుంటామని డబుల్ బెడ్ రూమ్ ఇల్లు వచ్చేలా చూస్తామని చెప్పారు. వారితో పాటుగా గ్రామ సర్పంచ్ చిత్తారి గౌడ్ వైస్ ఎంపీపీ శేఖర్ రెడ్డి మండల యువజన నాయకులు నర రాజేందర్ గ్రామ అధ్యక్షుడు రమేష్, ఏఎంసి ఏ డైరెక్టర్ నాగరాజు గౌడ్, గ్రామ ఉపాధ్యక్షుడు నాగరాజు, బాల చారి, రాజు ,దాసు, డైరెక్టర్ నల్ల ఆంజనేయులు, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చింటూ, డైరెక్టర్ మురళి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ చారి ,స్వామి , నర్సింగరావు, ప్రవీణ్, ప్రశాంత్, రాజు, బి.ఆర్.ఎస్. కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## అందరి ఆరోగ్యం ఇంటింటా ఆనందం అదే తెలంగాణ రంజిత్ రెడ్డి ఆశయం

చేవెళ్ల..జూలై 9 (వాయిస్ టుడే): చేవెళ్లలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సంక్షేమ విభాగం కార్యకర్తల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన ఎంపీ రంజిత్ రెడ్డి.. ఇప్పుడు చేవెళ్ల నియోజకవర్గంలో ప్రజల ఆరోగ్య పరిరక్షణపై దృష్టి సాధించారు. చిన్న చిన్న సమస్యలకీ ఆస్పత్రుల చుట్టూ తిరిగి సమయం, డబ్బు ఖర్చు చేయలేని నిరుపేదలు, నియోజకవర్గంలో గ్రామీణుల కోసం మొదటిసారిగా –చేవెళ్ల ఆరోగ్య రథం– పేరుతో మొబైల్ ఆస్పత్రి ఆలోచనకి కార్యరూపం ఇచ్చారు. ఆదివారం చేవెళ్ల మండలం ఆలూరు గ్రామంలో పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించేందుకు చేవెళ్ల ఆరోగ్య రథాన్ని ఎంపీ రంజిత్ రెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్య, ప్రారంభించారు. ఆరోగ్యరథంలోని అత్యాధునిక చికిత్స పరికరాలు, పరీక్ష యంత్రాలు, ఎమర్జెన్సీకి అవసరమైన సామాగ్రిని ఎంపీ రంజిత్ రెడ్డి సొంత ఖర్చులతో సమకూర్చారు. ఈ వాహనంలో ఒక జనరల్ ఫిజిషియన్ అయిన డాక్టర్, క్వాలిఫైడ్ ఫార్మసిస్ట్, ఫిమేల్ నర్స్, కాంపౌండర్ ఉంటారు. డాక్టర్ ఆధ్వర్యంలో రోగుల్ని పరీక్షిస్తారు.

ఈ ఆరోగ్యరథం వద్దే గ్రామ గ్రామనికి కి పైగా రోగనిర్ధారణ పరీక్షలు కూడా ఉచితంగా వైద్య పరీక్షలు చేస్తారు .అవసరమైనవారికి మందులు కూడా రూపాయి తీసుకోకుండా అందజేయనున్నారు. అందరికీ ఆరోగ్యం ఇంటింటా ఆనందం ఇదే రంజిత్ రెడ్డి ఆశయం.

అనే నినాదంతో చేపట్టిన ఈ ఆరోగ్యరథం ఏ ఊరు ఏ సమయంలో సందర్శిస్తుందో ముందుగా షెడ్యూల్ చేసి వారికి సమాచారం ముందుగా ఇస్తారు. ఇందులో పేషెంట్లకి అత్యవసరసేవలు అందించే సామగ్రి, నెబ్యులైజర్, ఆక్సిజన్ వంటివన్నీ అందుబాటులో వుంటాయి. అలాగే మాతాశిశు సంరక్షణ సూచనలు ఇవ్వడంతోపాటు ఆరోగ్య అవగాహన సదస్సులు నిర్వహించి ప్రజల్ని చైతన్యం చేస్తారు. చేవెళ్ల ఆరోగ్యరథం సేవలు ఆరంభించాక, త్వరలో ఇబ్రహీంపట్నం, శేర్లింగంపల్లి, రాజేంద్రనగర్, పరిగి, తాండూర్, వికారాబాద్, చేవెళ్ల ఆరోగ్య కేంద్రాలు ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. నియోజకవర్గ ప్రజలకు ఆర్థిక చేయూతనందిస్తూ, సంక్షేమం చూస్తూ వస్తోన్న ఎంపీ రంజిత్ రెడ్డి ప్రజారోగ్య పరిరక్షణకు తీసుకొస్తున్న చేవెళ్ల ఆరోగ్య రథం, చేవెళ్ల ఆరోగ్య కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని స్థానికులు ఆనందం వ్యక్తపరుస్తున్నారు.



## తాళ్ళ పల్లి జడ్.పి.హెచ్.ఎస్ 2004-2005 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

తాళ్లపల్లి, జూలై 9 (వాయిస్ టుడే): వాళ్లందరూ సుమారు రెండు దశాబ్దాల క్రితం పాఠశాల విద్య పూర్తి చేసి వారి వారి గమ్యాలను చేరిపోయి వివిధ ప్రాంతాలకు వెళ్లి స్థిరపడ్డారు. అందరూ కలిసి ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం తాళ్ళ పల్లి జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో 2004–2005 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం లో కలుసుకున్నారు. ఒకరికొకరు వారి వారి సాధక బాదకాలను పంచుకున్నారు. పాఠశాల ముగించుకొని 19 సంవత్సరాలు కావస్తున్న ఒకరోజు పని మానుకొని అందరూ కలిసి ఉపాధ్యాయులను తీసుకువచ్చి వారిని సత్కరించి సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు.కుటుంబ సభ్యులతో కలిసి ఒక దగ్గర ఆత్మీయంగా పలకరించుకున్నారు ఎవరెవరు ఎక్కడెక్కడ స్థిరపడ్డారు ఏం చేస్తున్నారు అనే విషయాలను తెలుసుకోనీ సంబరపడిపోయారు. ప్రతి సంవత్సరం అందరం కలిసి ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించుకోవాలని సామూహికంగా నిర్ణయించుకున్నారు.. అలాంటి మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు అందరూ సంతోషంగా గడిపారు.



## తుక్కాపూర్ గ్రామస్తులతో కలసి సిద్దిపేట కలెక్టరేట్కు బయలుదేరిన దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు

దుబ్బాక (వాయిస్ టుడే) న్యూస్ జూలై 9, సిద్దిపేట జిల్లా తొగుట మండలం తుక్కాపూర్ గ్రామంలో ధ్వంసమైన డంపింగ్ యార్డ్, స్మశాన వాటికను గ్రామస్తులతో కలిసి పరిశీలించిన దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు. రాత్రికి రాత్రి తుక్కాపూర్ గ్రామానికి చెందిన స్మశాన వాటిక మరియు డంపింగ్ యార్డ్ వంశం చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. తుక్కాపూర్ భూ నిర్వాసితులతో కలసి బస్సులో కలెక్టరేట్కు దుబ్బాక ఎమ్మెల్యే ప్రయాణం తొగుట మండలం తుక్కాపూర్ గ్రామంలో మొన్న రాత్రికి రాత్రి కొందరు ప్రైవేటు సంస్థకు సంబంధించిన డంపింగ్ యార్డ్ మరియు స్మశాన వాటిక ధ్వంసం చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. సంఘటన స్థలం నుంచి జిల్లా కలెక్టర్ మరియు సంబంధిత అధికారులతో మాట్లాడడానికి ప్రయత్నించిన ఎమ్మెల్యే సరైన సమాధానం రాకపోవడంతో గ్రామస్తులతో కలసి సిద్దిపేట కలెక్టరేట్కు బయలుదేరారు. తుక్కాపూర్ గ్రామానికి గతంలో ఇస్తానన్న ప్లాట్లు వెంటనే మంజూరు చేయాలని గ్రామంలో నూతనంగా మళ్ళీ డంపింగ్ యార్డ్ మరియు స్మశాన వాటికను యుద్ధ ప్రాతి పదికన నిర్మించాలని గ్రామంలో ప్రధాన సమస్యగా ఉన్న సబ్ స్టేషన్ నుండి బయలుదేరారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు వెంటనే డబుల్ బెడ్ రూమ్ లు స్మశాన వాటికను డంపింగ్ యార్డ్ ను వేరే స్థలంను పరిశీలించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని ఎమ్మెల్యే కోరారు.